సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 24 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

# వేసవి తాగునీటి కార్యాచరణపై ఎండి సమీక్ష

- నీటి సమస్యలకు 24 గంటల్లో పరిష్కారం
- నీటి కొరత, లో ప్రెజర్ ఫిర్యాదులకు ప్రాధాన్యం
- డిమాండ్ ను బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ పరిధిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని, సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రచించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో.. జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షలో తాగునీటి సరఫరా, ఇతర అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.ఎండీ మాట్లాడుతూ.. రాబోయే 5 నెలలకు తాగునీరు సరఫరా చేసేందుకు క్షేత్ర స్థాయిలో మైక్రో లెవల్ ప్లాన్స్ రూపొందించుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి అదనపు జలాలను తరలించడానికి ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాలకు కేటాయించే నీటి సరఫరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ప్రాంతంలోనైనా సప్లైలో తక్కువ నీరుంటే.. సర్దుబాటు చేసే లాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా చేసేటప్పుడు సమయ పాలన పాటించాలన్నారు. ఒకవేళ అందులో ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగా ప్రజలకు సమాచారమివ్వాలని తెలిపారు.

**నీటి సమస్యలకు 24 గంటల్లో పరిష్కారం :** క్షేత్ర స్థాయిలో లైన్ మెన్లు గైర్హాజరైన పక్షంలో.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మిగతా 2లో

# మోడి గుండెల్లో ప్రజలే ఉంటారు

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి




హైదరాబాద్, : మేజర్ న్యూస్ : చేవెళ్ల మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాలుగవ రోజు విజయ సంకల్ప యాత్ర సందర్భంగా ఈ రోజు గచ్చిబౌలిలోని నానక్ రాంగుడాలో నిర్మల్ బిజెపి ఎమ్మెల్యే, పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తోకలిసి బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనం గర్వంగా ఆడగలసింది మన ఓటు మోడి కి వేయమని ఎందుకంటే దేశం కొరకు పనిచేస్తున్నారు. ఆయన మీద దేశం మొత్తం నమ్మకం ఉన్నది. 3 సార్లు ముఖ్య మంత్రి 2 సార్లు ప్రధాన మంత్రి ఎవరయినా ఉన్నారా ఇప్పటి వరకు భారతదేశం చరిత్రలో ఎవరు లేరు ఎందుకంటే ఒకసారి అబద్దాలు చెబితే రెండో సారి సిఎం కారు. రెండవ సారి ఈయన అబద్దాలు చెప్తే ప్రజలు ఒడి స్తారు, మళ్ళీ ఓ సారి ప్రధానమంత్రి తప్పక అవుతారు. భారత ప్రజలు ఇదే చేసి చూపిస్తారు. ఆయన చేసే పనులు దేశానికి, రాష్ట్రానికి, పట్టణానికి, మిగతా 2లో

# పార్లమెంట్‌కి వెళ్లే అవకాశం ఇవ్వండి

- జీవితాంతం ప్రజా సేవకే అంకితం
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ నేత పట్నం సునీతారెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మహిళా గొంతుక అవుతానని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్,చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతామహేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సునీతారెడ్డి విస్తృాఎతంగా పర్యటించారు.అనంతరం బీఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# ఎమ్మెల్యే లాస్య నందిత పార్థవదేహానికి నివాళులు



(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థవ దేహాన్ని నివాళుల ర్పించిన నగరం మేయర్ గద్వాల్ విజ యలక్ష్మి, డిప్యూటీ మే యర్ శ్రీలత శోభన్ రెడ్డిలు శోకస ముద్రంలో ఉన్న లాస్య నందిత మిగతా 2లో



# 27న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని, సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. టీ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న దాదావు వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులు సభ్యత్వం పొంది గత పదిహేను సంవత్సరాలుగా ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇళ్ళస్థలాల కోసం పలు మార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, తెలంగాణ ఉద్యమానికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జర్నలిస్టులను వాడుకున్న కేసీఆర్... అధికారం లోకి వచ్చిన తర్వాత పదేళ్ళుగా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రజా పాలన లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని,తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరూ హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

# వేసవి తాగునీటి కార్యాచరణపై ఎండి సమీక్ష

**మొదటి పేజీ తరువాయి :** కలుషిత నీటి సరఫరా, లీకేజీలు జరిగితే సమస్యను గుర్తించి.. 24 గంటల్లో పరిష్కరించాలని పేర్కొన్నారు. మోటార్లు, బూస్టర్లు, వాల్వులు రిపేర్లు వస్తే.. ఏఎంస్ కింద మరమ్మతులు చేయాలని వివరించారు. అవసరానికి సరిపడా వాల్వులను, జంక్షన్లు, తదితర సామగ్రిని సెంట్రల్ స్టోర్ లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత జీఎంను ఆదేశించారు.

**నీటి కొరత, లో ప్రెజర్ ఫిర్యాదులకు ప్రాధాన్యం ..**

తాగునీటి సరఫరా, నీటి కొరత, లో ప్రెజర్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వాటి పర్యవేక్షణ, పరిష్కారానికి ప్రత్యేక బ్రాఎండాల్ని సీజీఎంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా.. పవర్ కట్స్ ఉంటే.. ఇతర సమయాల్లో నీటి సరఫరా చేయాలన్నారు. చేతి పంపులు, బోర్ వెల్స్ నిర్వహణ దృాఎష్టి సారించాలని.. అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండేందుకు అదనవు సామగ్రి ఉంచుకోవాలని పేర్కొన్నారు.

**డిమాండ్ ను బట్టి అదనవు ఫిల్లింగ్ స్టేషన్లు ..**

వేసవిని దృాఎష్టిలో పెట్టుకుని డిమాండును అంచనా వేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. నగరంలో ఇప్పటికే 72 ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. డిమాండ్ ని బట్టి అదనవు ఫిల్లింగ్ స్టేషన్ కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రతి జీఎం.. సక్రమ నీటి సరఫరాకు ట్రాన్స్ మిషన్ అధికారుల సమన్వయంతో ఇన్ ఫ్లో ను పర్యవేక్షించాలని తెలిపారు. తాగునీటి సరఫరా సమయాల్లో కొంత మంది మోటార్లతో నీటిని తోడుతున్న ప్రాంతాల్లో లో-ప్రెజర్ సమస్యలు వస్తున్నాయని.. వీటిని నివారించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కు ఆదేశించారు. ఈ సమావేశంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృాఎష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గ్యానేందర్ రెడ్డి, జీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సోరియాసిస్‌కు వత్తిడి ప్రధాన కారకాలలో ఒకటి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పెరుగుతున్న ఒత్తిడి శ్వాసకోశ వ్యాధులపై దాని ప్రభావం అందరికీ తెలిసిందే, అయితే వాయు కాలుష్యం పెరగడం సోరియాసిస్ చికిత్సను ఎలా ప్రభావితం చేసిందో నివుణులు ఆందోళన చెందుతున్నారు. డెర్మాకాన్ 2024 సందర్భంగా, నివుణులు నగరాల్లోని వయోజన భారతీయ సహచరుల మధ్య ఒత్తిడి విపరీతంగా పెరగడం గురించి ఆందోళనలను పంచుకున్నారు. సమయానుకూలమైన ప్రభావవంతమైన జోక్యం యొక్కఅవసరాన్ని నొక్కి చెప్పారు.సహస్రాబ్ది జనాభాలో కూడా,ఈ జనాభా లో ఒత్తిడి స్థాయిలు పెరగడంసోరియాసిస్ ను ప్రభావితం చేసే ఇటీవలి ప్రతికూల ధోరణి కనిపించింది. ప్రఖ్యాత జాతీయ అంతర్జాతీయ రుమటాలజిస్టులు,చర్మవ్యాధి నివుణులు హైదరాబాద్లో జరిగిన డెర్మాకాన్ 2024 కార్యక్రమానికి హాజరయ్యారు. చికిత్సలలో ఇటీవలి కీలక వురోగతిని చర్చించారు. కీలకమైన చర్చా పాయింట్లలో ఒకటి ఒత్తిడి నిద్ర లేకపోవడం ప్రధాన కారకాలు. ముంబైకి చెందిన స్కిన్ సాగా డైరెక్టర్ డాక్టర్ అసీమ్ శర్మ దీనిపై వ్యాఖ్యానిస్తూ, పెరుగుతున్న ఒత్తిడి స్థాయిలు ఒకరి శ్వాసకోశ వ్యవస్థను మాత్రమే కాకుండా చర్మ సంబంధిత వ్యాధులను కూడా ప్రభావితం చేస్తున్నాయన్నారు. కొత్త పరిశీలనలు అన్ని రకాల ఒత్తిడిని వెల్లడిస్తున్నాయి.భావోద్వేగ, శారీరక, పర్యావరణ సోరియాసిస్కు కారకాలు కాగలవు మంటలు లేపగలవు,కొనసాగుతున్న చికిత్స,రోగి ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూవుతాయి అన్నారు. డాక్టర్ ఎస్ కిరణ్, కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్, కిరణ్ అడ్వాన్స్డ్ స్కిన్ హెయిర్ అండ్ లేజర్ క్లినిక్, హైదరాబాద్ సోరియాసిస్ అనేది చర్మంపై ఎరువు లేదా తెలువు రంగుగా మారిన మచ్చలు. ఇది ఒక ఆటో-ఇమ్యూన్ వ్యాధి. సోరియాసిస్ ను చాలా కాలం పాటు విస్మరించినట్లయితే, సోరియాటిక్ ఆర్థరైటిస్ (పిఎస్ఏ)కి దారితీయవచ్చు, ఇది సోరియాసిస్తో సంబంధం ఉన్న ఇన్ఫ్లమేటరీ ఆర్థరైటిస్ను సూచిస్తుంది. నేషనల్ సోరియాసిస్ ఫౌండేషన్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2-3% మిలియన్ల మందికి సోరియాసిస్ ఉంది. అయితే భారతదేశంలో,సుమారు 10 మిలియన్ల సోరియాసిస్ కేసులు ఏటా గమనించబడుతున్నా యి. దీర్ఘకాలం పాటు విస్మరిస్తే ,సోరియాటిక్ ఆర్థరైటిస్ కు దారితీయవచ్చు, సుమారుగా భారతదేశంలో 2.3% మంది సోరియాసిస్తో బాధపడుతున్నారు.ఇటీవల కాలంలో,నగరాల్లో పెరుగుతున్న వాయు కాలుష్యం పేలవమైన గాలి నాణ్యత వల్ల చర్మంపై పాచెస్తో సోరియాసిస్కు మధ్య పరస్పర సంబంధాన్ని చూశారు. సమర్థవంతమైన సమయానుకూల అవసరాన్ని నొక్కి చెప్పారు. డాక్టర్ అసీమ్ శర్మ మాట్లాడుతూ, వాయు కాలుష్యాన్ని నియంత్రించడమే కాకుండా, సోరియాసిస్ ఉన్న వ్యక్తులు బయటికివెళ్లేటప్పుడు వాయు కాలుష్యానికి గురికావడాన్ని నియంత్రించ డంపై అవగాహన కలిగి ఉండాలి. అంతేకాకుండా, సమయోచిత, కాంతిచికిత్స, నోటి మందులు బయోలాజికల్ థెరపీ వంటి అనేక ప్రభావవంత మైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు తమ లక్షణాలపై నిఘా ఉంచడం, సోరియాసిస్లో ఏదైనా మంటలను గమనించినట్లయితే వారి వైద్యుడిని సంప్రదించడం చాలా కీలకం అన్నారు. డాక్టర్ విజయ్ భాస్కర్ మల్లెల..ఓమ్ని హాస్పిటల్స్ మాట్లాడుతూ,మూడు రోజుల ఈవెంట్- డెర్మాకాన్ 2024, ప్రముఖ రుమటాలజిస్టులు చర్మవ్యాధి నివుణులు సోరియాసిస్ను సమర్థవంతంగా నిర్వహించడంలో బయోలాజిక్స్ పాత్రను నొక్కిచెప్పారు. ఈ ఈవెంట్ 'సోరియాసిస్ లో బయోలాజిక్స్- సరైన ఎంపిక ఇది బయోలాజిక్స్ ద్వారా సమర్థవంతమైన నిర్వహణ ను చెప్పింది. సోరియాసిస్ యొక్క స్వయం ప్రతిరక్షక భాగానికి వ్యతిరేకంగా జీవశాస్త్రాలు సురక్షితమైనవి, సమర్థవంతమైనవి లక్ష్య చికిత్సలు. ఒత్తిడిని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృాఎష్టి పెట్టడం తగినంత నిద్రపోవడం సోరియాసిస్ను మెరుగ్గా నిర్వహించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా,సమయోచిత, దైహిక, జీవ సంబంధమైన,అలాగే కాంతిచికిత్స కలయిక చికిత్స వంటి లక్షణాలను నిర్వహించడానికి అనేక ప్రభావ వంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు తమ లక్షణాలపై నిఘా ఉంచడం సోరియాసిస్లో ఏదైనా మంటలు కనిపిస్తే వారి వైద్యుడిని సంప్రదించడం చాలా కీలకమని డాక్టర్ విజయ్ భాస్కర్ చెప్పారు. మూడు రోజుల ఈవెంట్- డెర్మాకాన్ 2024, ప్రముఖ రుమటాలజిస్టులు, చర్మవ్యాధి నివుణులు సోరియాసిస్ను సమర్థవంతంగా ఎదురుకోవడంలో బయోలాజిక్స్ పాత్రను వెల్లడించారు. బయోలాజిక్స్ ద్వారా సోరియాసిస్ను సమర్థవంతంగా నిర్వహించడంపై ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నివుణులు సోరియాసిస్ను సమర్థవంతంగా ఎదురుకోవాలం టే లక్షణాలను ముందుగానే గుర్తించడం ఎంత కీలకమైనదో చర్చించారు.

# మోడి గుండెల్లో ప్రజలే ఉంటారు

**మొదటి పేజీ తరువాయి :** ఊరుకి తప్పనిసరిగా వచ్చే ఎన్నికలు కూడా వస్తాయి. మనం చేసే అభివృాఎద్ది పనులు ఎన్నో ఉన్నాయి. మోడి కరొన గాని మరేదైన గాని ఆయన దేశాన్నే కాదు విదేశాలను కూడా ఆదుకున్నారు. అందుకే మనం అడుగుతాము మోడి కె వోటు వేయమని, కాంగ్రెస్ వాళ్ళు ఎవరు ఓటేయమని అడుగుతారు వాళ్ళకు దమ్ముందా? కాంగ్రెస్ రాహుల్ బాబు కి ఓటేయమని అడిగే దమ్ముందా, రాహుల్ బాబుకి ఓటేయమంటే ఎవరయినా వేస్తారా, మోడి కి ఓటు వేయమంటే వేస్తారు, అందుకే వాళ్ళు అబద్దాలు చెప్తారు, మహిళలకు 2500 ఇస్తాము, నిరుద్యోగులకు 4000 ఇస్తాము అని అబద్దాలు చెప్పి దానివల్లనే ఓట్లు వెయిస్తున్నారు, గాని రాహుల్ బాబు పేరు చెప్తే ఎవరు ఓటు వెయ్యరు? అట్లనే టిఆర్ఎస్ వాళ్ళు కల్వకుంట్ల కుటుంబానికి ఓటేయమంటే వేస్తారా! ఎవ్వరూ వేయరు, అందుకే వాళ్ళు కూడా అబద్దాలు చెప్తారు. మీకు అబద్దాలు చెప్పాల్సి వచ్చిందా ఎప్పుడయినా నిజాయితీ గా అడుగుతాము మన ఓటు మోడి కే, మీ నమ్మకం మోడి మీద ఉన్నది. మోడి నమ్మకం మిపై ఉన్నది. మన మందరం మీ వెంట ఉంటాము, మోడి గుండెల్లో అయితే భారతదేశ ప్రజలే ఉంటారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి రాణి రుదప్రమ దేవి, శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రవి యాదవ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత పార్థవదేహానికి నివాళులు

**మొదటి పేజీ తరువాయి :** కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులో లాస్య నందిత ఎమ్మెల్యేగా ప్రజల్లో మంచి లీడర్ గా పేరు తెచ్చుకున్నారు. చిన్న వయసులో మరణించడం చాలా బాదకరమన్నారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే లాస్య నందిత పార్థవదేహానికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## పార్లమెంట్‌కి వెళ్లే అవకాశం ఇవ్వండి



**మొదటి పేజీ తరువాయి :** నల్లగండ్ల,హైదర్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పట్నం సునీత రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేస్తుందని అన్నారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు,నాయకులు సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు.కాంగ్రెస్ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా ఇస్తామని అన్నారు.ఇక్కడ బీఆర్ఎస్,బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృాఎద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృాఎద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.మొదటిసారి శేరిలింగంపల్లి కి వచ్చిన సునీతారెడ్డి కి జగదీశ్వర్ గౌడ్ దంపతులు,కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.హాఫీజ్ పెట్ డివిజన్ కు చెందిన శాంతి నగర లో నివాసముంటున్న ఐటీ ఉద్యోగిని కోట్ల దీప్తి రెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి సునితమ్మ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు,ఆమె భర్త కోట్ల రజీత్ భార్గావ్ రెడ్డి సైతం కాంగ్రెసులో చేరారు.సునితమ్మ మీద ఉన్న అభిమానం మేరకు,ఆమెకు తనవంతు మద్దతు తెలపడానికి సుమారు 50 అంది మహిళలతో కలిసి కాంగ్రెసులో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు, డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాజకీయ కుట్రతోనే ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు సమన్లు

- కేజ్రీవాల్ ను అరెస్టు చేస్తే దేశంలో ప్రజాసునామి
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరిక




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగంగా ఆప్, కాంగ్రెస్తో పార్టీ ల మధ్య ఉన్న జాతీయ ఎన్నికల ఒప్పందం ,బీజేపీ ను చావుదెబ్బ తీస్తుందని భావించి నిరంకుశ ప్రధాని మోడీ బృాఎందం తమ రాజకీయ కుట్ర కు తెరలేపిందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని అణిచివేయడానికి ముందుగా ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను అరెస్టు చేయాలని ఈడి, సిబిఐ లకు సూచనలు ఇచ్చి అక్రమ నోటీసులు పంపుతున్నారని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ .... ఈడి యొక్క అక్రమ నోటీసు పనిచేయడం లేదని, అందుకే సిబిఐ ద్వారా అరవింద్ కేజ్రీవాల్ను అరెస్టు చేయడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని, అరవింద్ కేజ్రీవాల్ను అరెస్టు చేస్తే దేశంలో ప్రజా సునామీ వస్తుందని హెచ్చరించారు. సిబిఐ మరియు ఈడి వంటి దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న విచారణలు అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో భాగం కాదని, కేవలం రాజకీయ ప్రతీకారం, బీజేపీని ప్రశ్నించే వారిని జైలుకు పంపుతున్నారని, లోక్సభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఎంత మంది ప్రతిపక్ష నేతలను జైల్లో పెడుతుందని అయన ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం ఎక్సైజ్ పాలసీకి సంబంధించి అరవింద్ కేజ్రీవాల్కు ఎలాంటి సంబంధంలేదని, అందుకే చట్టంలో అస్పష్టమైన, ప్రేరేపించబడిన మరియు నిలకడలేని కేసులు పెట్టి జైల్లో పెట్టడానికి ఈడి, సిబిఐ లు చట్టవిరుద్ధంగా ప్రయత్నిస్తున్నాయని అయన తెలిపారు. ఒక సాక్షిగా లేదా అనుమానితుడిగా, ఒక వ్యక్తిగా అతనిని ఏ హోదాలో పిలుస్తున్నారో సమన్లు స్పష్టం చేయడం లేదని అన్నారు. ఇదే కేసులో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కవితను ఈడీ అరెస్టు చేయక పోవడం బీజేపీ, బీఆర్ఎస్ మధ్య జరిగిన ఒప్పం దానికి నిదర్శనమని అన్నారు. విషపూరిత జాతీయ వాదం తలకెక్కి, రాజకీయ కుట్రలు పన్ని ప్రతిపక్ష నేతలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తే ఉరుకునే దిలేదని తగిన బుద్ధి చెవుతామని అయన హెచ్చరించారు. ఆప్, కాంగ్రెస్లు ఒక్కటవుతాయని బీజేపీ భయపడుతోందని, దిగ్భ్రాంతికి గురై వచ్చే లోక్సభ ఎన్నికల ప్రచారం నుంచి అరవింద్ కేజ్రీవాల్ ను ఆపేందుకు బీజేపీ కుట్రపూరితంగా సీబీఐని తెరపైకి తెచ్చిందని, కేజ్రీవాల్ను అరెస్టు చేయడం ద్వారా ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బిజెపి భావిస్తోందని అయన వెల్లడించారు. ఈడి, సిబిఐ నోటీసులకు, బీజేపీ విషపూరిత కుట్రలకు ఆప్ నేతలు భయపడరని, ధైర్యంగా ఎదురుకుంటారని, చట్టవిరుద్ధంగా, రాజకీయ ప్రేరేపితమైన ఈడి, సిబిఐ సమన్లు, జారీ చేసిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్మిస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డా. సోలొమన్ రాజు, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డా. లాక్ష్యానాయుడు తదితరులు పాల్గొన్నారు...

# పైప్ లైన్ బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం హిమాయత్ నగర్ లోని పైప్ లైన్ బస్తీలో పర్యటించారు. బస్తీ వాసులు త్రాగునీటి సమస్య తీవ్రతను కార్పొరేటర్ కు వివరించారు. దీనితో కార్పొరేటర్ జలమండలి డిప్యూటీ మేనేజర్ సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డిలకు ఫోన్ చేసి, సమస్య తీవ్రతను తెలియపరిచారు. పైప్ లైన్లు పాతవి కావడం వల్ల లీకేజీల సమస్యతో బస్తీ వాసులకు తాగునీరు అందునట్లు గుర్తించారు. వెంటనే నూతన పైప్ లైన్ లో ఏర్పాట్లకు సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. త్వరలో నూతన పైపులైను ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని బస్తీ వాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఎండలో తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో డివిజన్లోని బస్తీలలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజా జైస్వాల్ ,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు

## కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి

జవహర్ నగర్ , మేజర్న్యూస్ః కార్పోరేషన్‌లో ఇళ్ల పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జవహర్‌నగర్‌లోని పలు కాలనీల్లో ఆయన పాదయాత్ర చేస్తూ ఇంటి పన్నులు చెల్లించాలని ప్రజలను కోరారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ...జవహర్‌నగర్ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇంటి పన్నులు పెడింగ్ లేకుండా అందరూ ఇంటి పన్నులు చె ల్లించాలని తెలిపారు. ఈసారి వంద శాతం పన్నులు వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు సూచించారు. అనంతరం చెన్నాపూర్‌లోని మొక్కల పెంపక కేంద్రమును సందర్శించి పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా రోజు నీరు పోయాలన్నారు. నర్సరీలు, పార్కులను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శానిటరి ఇన్స్‌పెక్టర్ కృష్ణప్ప, ఎన్వీరాన్మెంటల్ ఇంజినీర్ సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆదేశిస్తే మల్కాజ్‌గిరి నుంచి పోటీకి సిద్ధం

- మోదీ పాలనను ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయి
- బిఎన్‌రెడ్డినగర్‌లో మాజీ మంత్రి ఈటెల రాజేందర్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభాషలు వేరైనా, ప్రాంతాలు వేరైనా దేశ వ్యాప్తంగా ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని కోరుతున్నారని మాజీ మంత్రి, బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. మోదీ పాలనను నేడు ప్రపంచ దేశాలు సైతం హర్షిస్తున్నాయన్నారు. విజయ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌కు వచ్చిన ఈటెల రాజేంద ర్ స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నివాసానికి విచ్చేసి కాసేపు మీడియాతో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల కార్యకర్తలు కూడా ఈ సారి మోదీకే ఓటు వేయాలన్న సంకల్పంతో ఉన్నారన్నారు. దేశ రక్షణ విషయంలో కానీ, దేశ పౌరులను కాపాడే విషయంలో కాని మోదీ పట్టుదల, పనితీరు దేశాన్ని అబ్బురపరిచిందని, అభివృద్ధితో పాటు ప్రజల విశ్వాసాలను కాపాడాలన్న మోదీ సంకల్పానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని ఈటెల వివరించారు. కరోనా కష్టకాలంలో దేశ ప్రజలను కాపాడుకోవడంతో పాటు అమెరికాకు సైతం టాబ్లెట్‌లు పంపించి భారత దేశ గొప్ప తనాన్ని ప్రధాని మోదీ చాటారని తెలిపారు. విదేశాలకు సైతం సాయం చేసే స్థాయికి భారత్‌ను తీసుకెళ్లడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వె ల్లువెత్తుతున్నాయన్నారు. ప్రపంచానికి ఏ అవసరం



వచ్చినా తీర్చగలిగే సత్తా భారత్‌కు ఉందని అది మోదీ నాయకత్వంలోని భారత దేశం గొప్పతనం అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేస్తారా అని మీడియా అడిగిన ప్రశ్నకు పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధం అని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీలో మంచినీటి సరఫరా విషయమై మరియు డ్రైనేజీ పైపు లైన్ వ్యవస్థపై సమీక్ష చేస్తూ, కొన్ని ప్రదేశాల్లో పగిలిపోయిన మేన్ హోల్ లకు మూతలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట నూతన పైప్ లైన్లు వేయుట వంటి విషయాలపై పర్యటించినట్టు తెలిపారు. ఈ సమస్య ను తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజీఎం సతీష్, మేనేజర్ వేణుగోపాల్, కాలనీ సంక్షేమ సంఘ నాయకులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, చంద్రశేఖర్, మురళీకృాఎష్ణ, అశోక్ రెడ్డి, ఎండీ రఫీక్, వేంకటేశ్వర రావు, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# తాను కనుగొన్న పరికరాల డివైస్‌కు రెండు పేటెంట్స్ రావడం జరిగింది-సైంటిస్ట్ మండాజి నర్సింహాచారీ





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కీసరలోగల ప్రముఖ విద్యా సంస్థ హోలీ మేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం "డివైస్"పై బి.టెక్ అండ్ ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఇన్నోవేటర్ శాస్త్రవేత్త మండాజి నర్సింహాచారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బి.టెక్,ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ తాను కనుగొన్న పరికరాలకు ఇప్పటివరకు రెండు పేటెంట్స్ రావడం జరిగిందని,అందులో మొదటిది ఇంటర్నేషనల్ పేటెంట్,రెండోది నేషనల్ పేటెంట్‌లు రావడం జరిగిందని, తనకు లభించిన రెండు పేటెంట్‌లు తాను పడ్డ కష్టానికి తగిన ప్రతీకగా నిలిచిందని,అందుకు తన తల్లిదండ్రుల ఆశీర్వాదాలు,గురువుల సహకారంవల్లనే అది సాధ్యమయిందని ఆయన చెప్పారు. తాను కనుగొన్న పరికరాల్లో హెల్త్ డివైస్ ద్వారా ప్రపంచంలోనే కరోనాని కేవలం 15 సెకండ్స్‌లోనే చంపివేసేందుకు ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని ఆయన చెప్పారు. మన శరీరంలో రక్తాన్ని పలుచగా చేయడంద్వారా హృదయ సంబంధిత వ్యాధులనులంచి మనం బయట పడుతుందని, ఈ డివైస్ మనకు పరిశుద్ధమైన ఆక్సిజన్‌ను అందిస్తుందన్నారు. ప్రధానంలో మనలో వచ్చే మెంటల్ టెన్షన్‌నుంచి ఇది కాపాడడమేగాక,మంచి నిద్రను ఇస్తుందన్నారు. ఇంకా చాలా రకాలుగా మనిషికి కావల్సిన ఎన్నో పరికరాలు ఈ డివైస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తనలోనున్న టాలెంట్ మీలోకూడ దాగి ఉంటుందని,తమలో దాగిఉన్న టాలెంట్‌ను బయటికి ప్రదర్శించినప్పుడే,తాముపడ్డ కష్టానికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తమలో దాగిఉన్న ప్రతిభను ప్రదర్శిస్తే,దీనివల్ల సమాజానికి ఎంతో మేలుచేసినవారు అవుతామన్నారు. ఇన్నోవేటర్‌గా తాను విద్యార్థిని,విద్యార్థులకు తగిన అవగాహన కార్యక్రమాల్లో వారిలో నెలకున్న అనుమానాలను తొలగించి,వారిలో మరింత ధైర్యాన్ని నూరిపోయడమేగా తన విధిగా భావించి,తాను తరచుగా ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని,అందుకు ఆయా కళాశాల యాజమాన్యాలుకూడ తనను మనస్ఫూర్తిగా ఆహ్వానించి,వారి కళాశాలల్లో చదువుతున్న బి.టెక్,ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులకు తగిన అవగాహన కల్పించేవిధంగా ప్రోత్సాహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వేదికమీద ప్రముఖ ఇన్నోవేటర్ శాస్త్రవేత్త మండాజి నర్సింహాచారీని,కళాశాల యాజమాన్యం



ప్రత్యేకంగా ఆయనకు శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ప్రారంభంలో కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పెద్ద ఏత్తున కరతాళ ధ్వనులతో ఇన్నోవేటర్ శాస్త్రవేత్త మండాజి నర్సింహాచారికి ఘన స్వాగతం పలుకగా, కళాశాల యాజమాన్యంకూడ ఇన్నోవేటర్ శాస్త్రవేత్త మండాజి నర్సింహాచారీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపితోనే సమగ్ర అభివృద్ధి...బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి

## సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ అభివృద్ధి అంటేనే బిజెపి సర్కార్...చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బిజెపి తోనే సమగ్ర అభివృఎద్ధి అని బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో మరియు హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, కొరడాల నరేష్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , సురభి రవీంద్ర రావు ,ప్రభాకర్ యాదవ్, మహేష్ యాదవ్ , నవతారెడ్డి , సింధు రెడ్డి, బిందు, నరేందర్ రెడ్డి , మహేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్, మరియు బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణ లో 5యాత్ర లు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు, యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు. దేశ అభివృఎద్ధి అణగారిన వర్గాల అభివృఎద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు, మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు, గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రజలకు అవగాహనా ఉందని, ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రం లో మళ్ళీ మోడీ గారే ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమని, ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు ,వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బిజినెస్ లోన్‌లకు తమ ఆఫరింగ్స్‌ను విస్తరించిన క్రెడిట్‌బి



హైదరాబాద్, మేజర్ న్యూస్; భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ ఋణ పరిష్కారాల ప్రదాత అయిన క్రెడిట్బీ, వ్యాపారాల కోసం రుణాలు ఇవ్వడంతో పాటు తమ ఉత్పత్తి శ్రేణిని వైవిధ్యప రచనున్నట్లు ప్రకటించింది. స్వయం ఉపాధి కస్టమర్ల కోసం బ్రాండ్ యొక్క రుణ సమర్పణ, భారతదేశంలోని చిన్న సంస్థలకు తనఖా రహిత రుణాలను అందించడమే కాకుండా, ఆర్థిక సేవలు తగినంతగా లభించని కస్టమర్ల కోసం ఆర్థిక చేరికను పెంచడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.క్రెడిట్బీ యొక్క కొత్త ఆఫర్తో, ఒక వ్యాపారి టిక్కెట్ పరిమాణంతో రూ. 15,00,000 వరకు అన్ సెక్యూర్డ్ రుణాన్ని ఆర్బీఐ లైసెన్స్ పొందిన ఇన్-హౌస్ ఎన్బీబీసీ, క్రేజీ బీ ( క్రేజీబీ) ద్వారా క్రెడిట్బీలో , 3 సంవత్సరాల వరకు తిరిగి చెల్లింపు వ్యవధి పొందవచ్చు. క్రెడిట్బీ ప్రస్తుతం సుమారు 3000 కేవైబీ లను రోజూ 2000 ఉద్యమ్స్ ను ప్రాసెస్ చేస్తుంది. రాబోయే 2-3 సంవత్సరాలలో వ్యాపార విభాగం నుండి 20-25% తోడ్పాటుతో , దాని రుణ పోర్ట్ఫోలియోను వైవిధ్యపరచడం బ్రాండ్ యొక్క వ్యూహాత్మక లక్ష్యం. ఈ వ్యాపారాల పెరుగుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా, క్రెడిట్బీ క్రమంగా పెద్ద టిక్కెట్ సైజ్ సెక్యూర్డ్ లోన్లను రూ. 25 లక్షలు వరకూ అందించటంతో పాటుగా 10 సంవత్సరాల దీర్ఘకాలిక రీపేమెంట్ వ్యవధి కూడా అందించనుంది.వ్యక్తిగత రుణాల విభాగంలో ప్రముఖ స్థానాన్ని క్రెడిట్బీ కలిగి ఉంది, చెప్పుకోదగిన నెలవారీ డిస్బర్సల్స్ రేటు అన్సెక్యూర్డ్ లోన్ సెగ్మెంట్లో రూ. 1500 కోట్లు గా వుంది. దాని విజయాన్ని ఆధారం చేసుకొని, బ్రాండ్ ఇప్పుడు మెట్రోలలోని చిన్న వ్యాపారాల కోసం, టైర్-2/3 నగరాల కోసం ఈ విజయాన్ని పునరావృఎతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రెడిట్బీ సహ వ్యవస్థాపకుడు సీఈఓ మధుసూదన్ ఏకాంబరం మాట్లాడుతూ, మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన స్వయం ఉపాధి వ్యాపారాలకు అవసరమైన రుణ సదుపాయంతో పెద్ద మొత్తంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సాధికారతను లక్ష్యంగా చేసుకున్నాము . క్రెడిట్బీ వద్ద, క్రెడిట్ చరిత్ర లేని వారితో సహా 1 కోటికి పైగా ఉన్న మా విస్తారమైన వ్యక్తిగత రుణ ప్రత్యేక కస్టమర్ల గురించి మేము లోతైన అవగాహన పొందాము. కొత్త ఉత్పత్తి మా ప్రస్తుత ఆఫర్లను పూర్తి చేస్తుంది, స్వీయ ఉపాధి పొందుతున్న వ్యక్తులు మరియు జీతాలు తీసుకునే కస్టమర్ల ద్వారా ఎంటర్ప్రైజెస్ వృఎద్ధి మూలధన అవసరాలకు మద్దతు ఇస్తుంది, వారు తరచుగా అధికారిక వనరుల నుండి ఫైనాన్సింగ్ను యాక్సెస్ చేయడానికి కష్టపడతారు. సౌకర్యవంతమైన డిజిటల్ ప్రక్రియలు, అనుషంగిక రహిత రుణాల ద్వారా, మేము క్రెడిట్ అంతరాన్ని తగ్గించడం, విజయాన్ని ప్రోత్సహించడం మరియు భారతదేశ చిన్న వ్యాపార రంగ అభివృఎద్ధికి తోడ్పడడం లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు

# నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ఈవెంట్

దుండిగల్ మేజర్ న్యూస్ : మరి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఫార్మసీ కళాశాలలో సాంకేతిక అభివృఎద్ధిలో భాగంగా నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ఈవెంట్ ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రిగేడియర్ పి గణేశం, శాంత తౌతం, కుమారి శ్రేయ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంకేతికపరమైన ఆవిష్కరణలు ప్రదర్శించడం జరిగింది. వీటిలో ముఖ్యంగా రోబోటిక్స్, కోడింగ్ అండ్ డీబగ్గింగ్, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, బిజినెస్ ఈ సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, వెల్డింగ్, బ్యాటరీ వెహికల్స్, బ్లడ్ టెస్ట్ అండ్ ఐ చెకప్, ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మీద భవిష్యత్తు ఉపయోగాలు గురించి వివరించారు. కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ఫెస్ట్ లో వివిధ రాష్ట్రాల నుండి ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు, వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్ లు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం వాలరస్ 2కె24 పేరుతో ఘనంగా జరిగాయన్నారు.







ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె వెంకటేశ్వర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ మురళి ప్రసాద్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్నబ్ మాలిక్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

## సిల్వర్ శ్రీనివాస్ మాదిగ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంఆర్పిఎస్ డిప్యూటీ ఎమ్మార్వో అశ్విన్ కుమార్ కు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ కాలనీలో సర్వే నంబర్ 190 లోగల భూములలో అక్రమ కట్టడాలు వెలిశాయని, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, సంఘీ మహేష్, యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, మండల సీనియర్ నాయకులు మట్ట నరసింహులు, రాజేందర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు..





చర్లపల్లి డివిజన్ యువ నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ పుట్టిన రోజు సంధర్భంగా శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మాజీ మేయర్ రామ్మోహన్,కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి బాల్ రెడ్డి,నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.. **కాప్రా, మేజర్ న్యూస్**

# గత వర్షాకాలంలో తలెత్తిన సమస్యలు పునరావృఎతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్. రాజు నగర్,మహోధాయ ఎనక్లేవ్ కాలనీలలో నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను శుక్రవారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో తలెత్తిన సమస్యలు పునరావృఎతం కాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృఎద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు , ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృఎద్ధి చేసి ఆదర్శవంతమైన, డివిజన్ గా తీర్చిదిద్దుతామని శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు చొక్కా రావు గారు,రాజు గారు, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో రు. 25 లక్షల వ్యయంతో చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వెస్తునట్లు తెలిపారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ వంటి అభివృఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు రానున్న వర్షకాలంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలనలో భాగంగా స్టోర్మ్ వాటర్ డ్రైన్ లెవెల్స్ సరిలేనందున దారి మళ్ళించవలసిందిగా అధికారులు సూచించారు. దానికి అనుగుణంగా హనుమాన్ మందిర ప్రాంగణం నుంచి డ్రైన్ ను మల్లించగా స్థానిక ప్రజలు అభ్యతరం వ్యక్తం చేయడంతో వారి వద్ద నుండి లికితపూర్వకంగా అభ్యంతర పత్రాన్ని స్వీకరించి పనులు ప్రస్తుతం నిలిపి వేస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ శ్రీదేవి, ఏఇ పవన్, డివిజన్ నాయకులు, దిన్ దయాళ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాసుల మహేందర్, కాలనీ జనరల్ సెక్రటరీ హరి ప్రసాద్ , సీ.సతీష్, కాసుల లక్ష్మణ్ , స.రాజేష్, నాగరాజ్, కిట్టు యాదవ్, సాయి గౌడ్, ఈశ్వర్ గౌడ్ రమేష్, సురేందర్ నాయుడు తదితరుల పాలుగొన్నరు.

# చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులదే

## రంగాధముని చెరువు నాలా పరిశీలించిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలోని చెరువులను కబ్జాలు గురికాకుండా పరిరక్షించవలసిన బాధ్యత అధికారులదే అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. శుక్రవారం కూకట్ పల్లి రంగదాముని చెరువు నాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని అన్నారు. గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యం వలన బఫర్ జోన్, ఎఫ్టిఎల్లలో, నాలాలను కబ్జా చేయడం వలన వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి మీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నాలాలను, చెరువుల కబ్జాలను ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. రంగాధముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జి హెచ్ ఎం సి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క శాశ్వత ప్రవాహం నుండి మల్లించి ఏమమీ స్వాన్ లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో



కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి , నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఏ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృఎష్ణ రాజపుత్, కే. దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, రఘు, సునీల్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చూన్ను పాషా, నయీమ్, అల్లావుద్దీన్, ఖాజా, అమీర్, మోసిన్, జీషన్, ఇరఫన్, మొహమ్మద్ అక్బర్, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, ర్ష్మే, కృష్ణవేణి, జ్యోతి, కల్పనా పాల్గొన్నారు.

# కుల గణన తీర్మానం చారిత్రాత్మకం కుల గణన పై మేధోమధన సదస్సు

**- జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి - తెలంగాణలో సామాజిక ఆర్థిక కుల సర్వే- బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు**



సోమాజిగూడ, మేజర్ న్యూస్ :హైదరాబాద్ : సామాజిక ఆర్థిక కుల సర్వే పై జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో కాచిగూడ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కుల సర్వేపై కార్యచరణ, విధివిధానాల ఖరారుపై మేధావులు, న్యాయవాదులు, మరియు రాష్ట్రస్థాయి బీసీ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ అసెంబ్లీలో కులగణన తీర్మానం చేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కుల గణన నిర్వహించే పద్ధతులు, ప్రక్రియలు, విధానాలపై చర్చించి, నాయకుల నుండి సలహాలు మరియు సూచనలు తీసుకున్నారు. రాష్ట్రలో వెనుకబడిన తరగతుల సామాజిక నిర్మాణాన్ని ఖచ్చితంగా అర్థం చేసుకోవడానికి కుల–ఆధారిత గణన అవసరమని అలాగే సంక్షేమ లక్ష్యంగా ప్రభావవంతమైన విధానాలను రూపొందించడానికి ఈ సమాచారం చాలా ముఖ్యమైనది దుండ్ర కుమార స్వామి తెలిపారు.

కుల గణన లో ప్రజలు గరిష్ట స్థాయిలో పాల్గొనడం మరియు సమగ్ర డేటా సెట్‌ను సృఎష్టించడానికి విస్తృఎత అవగాహన మరియు ప్రచార కార్యక్రమాలు నిర్వహించి సర్వే పూర్తి చేయడానికి తగినంత సమయం కేటాయించాలి. ఈ ప్రక్రియ చుట్టూ ఉన్న చట్టపరమైన నిర్మాణం బలంగా ఉండాలి, తద్వారా న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంటుంది. కుల గణన వ్యక్తి గోప్యతా హక్కులను కాపాడే విధంగా ఉండి సంక్షిప్త ఫలితాలను కేవలం సామాజిక సంక్షేమం కోసం ఉపయోగించాలి మరియు బాధ్యతాయుతంగా వినియోగించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని తెలిపారు. ఆధునక సాంకేతిక టెక్నాలజీ మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్‌లు మరియు ట్యాబ్ ద్వారా డేటా సేకరణ ప్రక్రియను సరళీకృఎతం చేయవచ్చు మరియు సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు అని జాతీయ బి.సి దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. మహేంద్ర బాబు తెలిపారు. ఈ సదస్సులో తీసుకున్న సలహాలు, మేధావుల, న్యాయవాదుల, సూచనలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా కుల గణన నిర్వహించాలని జాతీయ బిసి దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి తెలిపారు. అలాగే తెలంగాణ లో ఉన్న ప్రజలందరూ ఈ సర్వే కి అందుబాటు లో ఉండి, పాల్గొని బి.సి ల అభివృఎద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ సత్యనారాయణ, జాతీయ బీసీ దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేంద్ర బాబు, న్యాయవాది సాయి దినేష్, మరియు బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు.

# నందనవనం స్మశాన వాటిక నిర్మాణ నాణ్యతలో రాజీ పడవద్దు

## కాంట్రాక్టర్లను ఆదేశించిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నందనవనం స్మశాన వాటిక అభివృఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. జిహెచ్ఎంసి ఏఈ హేము నాయక్ తో కలిసి శుక్రవారం నందనవనంలో జిహెచ్ఎంసి నిధులతో చేపడుతున్న అభివృఎద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయనున్నట్లు తెలిపారు .జిహెచ్ఎంసి ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి పూర్తిగా అభివృఎద్ధి చేయనున్నట్లు తెలిపారు. డివిజన్లో ఎక్కడ సమస్య ఉన్న తన దృఎష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు .డివిజన్లో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధకంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృఎషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : లాస్య నందిత మరణం పట్ల తీవ్ర దిగ్ర్భాంతికి గురయిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .అనతి కాలంలోనే తండ్రికి తగ్గ తనయ అన్నట్టు గెలిచిన కొద్ది రోజులకే ఇలా అకాల మరణం చెందడం తీవ్ర మనస్థాపానికి గురిచేసింది.వాళ్ల నాన్న సాయన్న ఎంతో మంచి వ్యక్తి అని తర్వాత జరిగిన జనరల్ ఎలక్షన్లలో గెలిచిన అతి పిన్న వయసులో గెలిచి నాలుగు నెలలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజల హృఎదయాలను గెలిచి అనతి కాలంలోనే ఇలా జరగడం కంటోన్మెంట్ ప్రజలకు మరియు టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అభిప్రాయపడ్డారు.

# కావ్యకన్యకపై ప్రణయకావ్యం...!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః‘ సాధామిని’ ప్రణయకావ్యం ను వలిపే సత్యనీలిమ కలం నుండిజాలువారింది.దీనిలో 70కవితలు ఉన్నాయి. రవికిరణాలు, ఆదిశక్తిమొగ్గలు,నీతలపుల్లోనే కవిత్వం కూడా వీరు గతంలో వెలువరించారు.కవితాసిరి గుండె గూటిని చేరి మనోనేత్రాన్నితాకిన క్షణాన ఉదయించిన మనోభావాల అక్షరకావ్యం(పే90)మని సత్యనీలిమ పేర్కొన్నారు.నీకోసమే నిరీక్షిస్తా నీకై నేను బతికేస్తా(79)అనడం ప్రేమే మరి.చెలీ మాట్లాడు నిజం చెప్పు నీ మౌనానికి కారణము కూడా నేనేకదా–అంటున్నారుకవయిత్రి.నీ వెంట నడిచే నీ నీడనై ఉంటానిలా నీ అడుగులో అడుగునై(పే57)–అనడంతో ఇది ప్రణయ కావ్యమే కదా.ఏనాటితో ఈ అనుబంధం ఏ జన్మదో ఈ బంధం అని కవయిత్రి ఎంతో ప్రేమను అక్షరీకరించారు(పే24).మంత్రం వేసి మనసు దోచి నా చెలీ ప్రియమైన నెచ్చలి(పే15).మదిదోచిన కావ్యకన్యకు అక్షరకుసుమాలతో అభిషేకించిన కావ్యమేఈ ‘సౌదామిని’ అని కవయిత్రి సత్యనీలిమే ప్రకటించారు. ఇది అక్షరసత్యంగా ఈ కవిత్వం నిలుస్తుంది!ఇష్టమైనదేమైనా ఇలా కవిత్వంగా జాలువారాల్సిందే కదా!

# 50 సంవత్సరాల జీవితాలను సంతోషకరంగా జరిపిన ఇమామి గ్రూప్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : విభిన్న వ్యాపారాల పోర్ట్ఫోలియోకు పేరుగాంచిన ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సమ్మేళన సంస్థ ఇమామీ గ్రూప్ తన 50 ఏళ్ల స్వర్ణ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కోల్కతాలోని జెడబ్లాయు మారియట్లో గ్రాండ్ కాన్క్లేవ్ను నిర్వహించింది. ఈ సంఘటన జీవితాలను సంతోషకరంగా మార్చడానికి ఇమామి యొక్క నిబద్ధతకు నిదర్శనం మరియు గత ఐదు దశాబ్దాలుగా కంపెనీ యొక్క విశేషమైన ప్రయాణాన్ని ప్రదర్శించింది. గురువారం జరిగిన ఇమామి కాన్క్లేవ్, ఇమామి గ్రూప్ వారసత్వాన్ని జరుపుకోవడానికి గౌరవనీయమైన అతిథులు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను ఒకచోట చేర్చిన ఒక ముఖ్యమైన సందర్భం. ఆనందం నగరంలో ఏర్పాటు చేయబడిన ఈ కాన్క్లేవ్ ఇమామి గ్రూప్ యొక్క లెజెండరీ మరియు దూరదృష్టి గల వ్యవస్థాపకులు అర్ఎస్ అగర్వాల్, అర్ఎస్ గోయెంకా, అర్ఎస్ గోయెంకా తన ప్రసంగంలో వారి స్నేహం, భాగస్వామ్యం, ఐక్యత గురించి హృదయపూర్వక వృత్తాంతాలను మరియు జ్ఞాపకాలను పంచుకున్నారు, ఇమామీ గ్రూప్ యొక్క వినయపూర్వకమైన ప్రారంభాన్ని మరియు ప్రపంచ ముద్రలతో భారతదేశ స్వదేశీ దిగ్గజంగా రూపాంతరం చెందడాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ సీఈఓ జరీన్ దారువాలా, గోల్డ్మన్ సాచ్స్ ఛైర్మన్, సీఈఓ, ఆనంద్ రాఠీ, ఆనంద్ రాఠీ గ్రూప్ వ్యవస్థాపకుడు, రాజేష్ వంటి పరిశ్రమల పేర్లు కలిగిన విలువైన ఉద్యోగులు, దీర్ఘకాల సహచరుల సన్మానాలు జరిగాయి. జైన్ – మేనేజింగ్ డైరెక్టర్, ప్రచార కమ్యూనికేషన్స్. ప్రముఖ సినీ తారల నుండి జాతీయ చిహ్నాల వరకు, వ్యాపార చిహ్నాల నుండి సాంస్కృతిక రాయబారుల వరకు కాన్క్లేవ్ దాని నిజమైన అర్థంలో జీవితం మరియు సంతోషం యొక్క వేడుక. నటులు సోనూసూద్, నేహా ధూపియా, రితుపర్ణ సేన్గుప్తా, క్రికెటర్ సౌరవ్ గంగూలీ, కవి కుమార్ విశ్వాస్, జాతీయ అవార్డు గ్రహీత చిత్ర దర్శకుడు అనిరుద్ధ రాయ్ చౌదరి, గాయకుడు – రచయిత – చిత్ర దర్శకుడు అనింద్యా ఛటర్జీ ఈ వేడుకకు ఇమామీ కుటుంబంలో చేరిన ప్రముఖులు. .భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శిస్తూ, ప్రఖ్యాత కళాకారులచే మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనల ద్వారా ఈవెంట్ మరింత ఉన్నతమైంది. కళాకారిణి రేఖా భరద్వాజ్ మరియు అనిర్బన్ రాయ్ (చైల్డ్ ప్రాడిజీ ఫ్లూటిస్ట్) చేసిన ఆకర్షణీయమైన సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి, ఇది సాయంత్రానికి వైభవాన్ని జోడించింది. కాన్క్లేవ్లో మాట్లాడుతూ, ఇమామీ గ్రూప్ డైరెక్టర్లు శ్రీ ఆదిత్య వి అగర్వాల్ మరియు శ్రీ మనీష్ గోయెంకా మాట్లాడుతూ, స్థిరమైన స్తంభంగా ఉన్న అన్ని వాటాదారులు, ఉద్యోగులు, వినియోగదారుల యొక్క తిరుగులేని మద్దతు లేకుండా ఈ మైలురాయి వేడుక సాధ్యం కాదని ఉద్ఘాటించారు. ఇమామి వృద్ధి కోసం. దేశం యొక్క సామాజిక –ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నప్పుడు, దాని వినియోగదారుల జీవన నాణ్యతను పెంచే ఉత్పత్తులు మరియు సేవలను రూపొందించడం మా గ్రూప్ యొక్క నిబద్ధత. ఒక సమూహంగా మేము మార్పును స్వీకరించడం మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డైనమిక్స్కు అనుగుణంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను విలువైనదిగా పరిగణిస్తాము, అదే సమయంలో ఇమామి తన ప్రయాణంలో మార్గనిర్దేశం చేసిన ప్రధాన విలువలకు కట్టుబడి ఉంటాము. నాణ్యత మరియు కస్టమర్ సంతృప్తి పట్ల ఇమామి యొక్క నిబద్ధత వారికి నమ్మకమైన కస్టమర్ బేస్ మరియు అనేక ప్రశంసలను సంపాదించిపెట్టింది. 70+ దేశాల్లో ప్రస్తుతం, ఇమామీ భారతదేశంలో పాతుకుపోయిన విలువలతో గ్లోబల్ బ్రాండ్గా గుర్తింపు పొందింది.

## పీపుల్-ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్ ఇండియాగా గుర్తింపు పొందిన ఎన్ఎల్సి సిఎండి ప్రసన్న కుమార్ మోటుపల్లి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ పరిశ్రమ నాయకుడు ఎన్ఎల్సి సిఎండి ప్రసన్న కుమార్ మోటుపల్లి పీపుల్–ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్ ఇండియాగా అవార్డు అందుకున్నారు. ది లీలా యాంబియన్స్ గురుగ్రామ్లో ఈటీ హెచ్ఆర్ వరల్డ్, ది ఎకనామిక్ టైమ్స్ యొక్క హెచ్ఆర్ వర్టికల్ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన పీపుల్–ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించారు. . సంస్థలోని వ్యక్తుల–కేంద్రీకృత నాయకత్వ సంస్కృతిని పెంపొందించడంలో ప్రసన్న కుమార్ యొక్క అసాధారణమైన అంకితభావాన్ని ఈ ప్రశంస గుర్తిస్తుంది. ఎన్ఎల్సిఐఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్గా ప్రసన్న కుమార్ మోటుపల్లి నిరంతరం ప్రజల శ్రేయస్సు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో నిబద్ధతను ప్రదర్శించారు. అతని దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఎన్ఎల్సిఐఎల్ ఉద్యోగుల సాధికారత, ఆవిష్కరణ, కలువుకుపోవడానికి ఒక వెలుగుగా విలసిల్లింది. ప్రఖ్యాత ది లీలా యాంబియన్స్ గురుగ్రామ్లో ఈటీ హెచ్ఆర్ వరల్డ్ హోస్ట్ చేసిన అవార్డు వేడుక, నాయకత్వం, మానవ వనరుల అభ్యాసాలలో శ్రేష్ఠతను జరువుకోవడానికి పరిశ్రమ నాయకులు, హెచ్ఆర్ నిపుణులు అతిథులను ఒకచోట చేర్చింది. ప్రసన్న కుమార్ మోటుపల్లి యొక్క విశేషమైన విజయాలు అత్యంత నిష్ణాతులైన నామినీల సమూహంలో ప్రత్యేకంగా నిలిచాయి, అతని అసాధారణమైన నాయకత్వ లక్షణాలను మరియు అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించే అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి. ప్రసన్న కుమార్ మోటుపల్లి తన అంగీకార ప్రసంగంలో, ఈ గుర్తింపుకు కృతజ్ఞతలు తెలియజేసారు. సంస్థ యొక్క విజయాన్ని నడిపించడంలో మొత్తం బృందం యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు. ఎన్ఎల్సిఐఎల్ ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందడానికి, అర్థవంతంగా దోహదపడే పని ప్రదేశంగా ఉండేలా నిర్ధారిస్తూ, కలువుగోలుతనం, సానుభూతి, నిరంతర అభివృద్ధి విలువలను సమర్థించడంలో తన నిబద్ధతను వునరుద్ఘాటించారు.

# రెసోనెన్స్లో ఘనంగా రెసో దర్పణ్ వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: : రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలను పటాన్చెరువులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్లో 'రెసో దర్పణ్ థీమ్తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేశారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ–జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ + అడ్వాన్స్డ్), ఇంజినీరింగ్/మెడికల్/కామర్స్/లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు డీఈవో ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్చెరువు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్ హెచ్ వో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అభిజ్ఞ మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అకడమిక్, హోలిస్టిక్ ఎడ్యుకేషన్లో ఒక వెలుగు వెలిగిందన్నారు. సంస్కృతి, క్రీడలు, వివిధ పాఠ్యేతర కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మా నిబద్ధత పాఠ్య పుస్తకాలను మించి ఉందన్నారు. చిన్నదైనా పెద్దదైనా ప్రతి విజయాన్ని జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గైడెన్స్ అనేది తరగతి గదికి మించి అందించాలన్నదే లక్ష్యమన్నారు. రెసోనెన్స్ లో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారన్నారు. ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రోత్సహిస్తారని చెప్పారు. అచంచలమైన నిబద్ధతే మా విజయానికి మూలస్తంభం అన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. అకడమిక్, క్రీడలు, ఇతర కార్యకలాపాలు, ఆదర్శప్రాయమైన ప్రదర్శనల వరకు



ప్రతి విజయం మా విద్యార్థుల కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. అకడమిక్ జీవితంలోని కష్టాలలో కూడా పాఠశాల గుర్తుండిపోయేలా చేసే ఆహ్లాదకరమైన క్షణాలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తామన్నారు. తమ పిల్లల చదువులు మాకు అప్పగించి, మాతో భాగస్వాములైన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. వీరిలో ప్రతి ఒక్కరూ మా అసాధారణ కథలో అంతర్భాగం అన్నారు. ఈ సంతోషకరమైన వేడుకను, రెసో దర్పణ్ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళదామన్నారు. ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకుల కుటుంబాలతో సహా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ గురించిగత ఇరవై సంవత్సరాలుగా ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్లకు దేశంలో ప్రసిద్ధి చెందిన ఇనిస్టిట్యూట్ రెసోనెన్స్. ఇటీవల సంవత్సరాలలో హైదరాబాద్లోకి ప్రవేశించింది. భారతదేశంలో వేలాది మంది ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చింది.

## నాంపల్లి మండలంలో ఏస్సీ,ఏస్టీ,బి.సి.వర్గాల వివాహిత మహిళలకు కుల ధృవీకరణ పత్రాల ఇబ్బందులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి మండల కార్యాలయంలో ఏస్సీ,ఏస్టీ,బి.సి. వర్గాలకు,వివాహిత మహిళలకు కుల ధృవీకరణ పత్రాలను పొందుటలో తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని,ఈ విషయం తమ ఫోరం దృష్టికి వచ్చిందని,చాలా మంది మహిళలు డబుల్ బెడ్ రూమ్ పథకంలో పట్టాలు పొందిన లబ్దిదారులు కానీ వారికి పోజిషన లభించాలంటే కుల ధృవీకరణ పత్రాలు తప్పనిసరి తెలియజేయడంవల్ల ఈ వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్ గౌడ్ శుక్రవారం నాంపల్లిలోని హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో వెంకటిరెడ్డినికల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం బద్దం సతీష్గౌడ్ మాట్లాడుతూ కుల ధృవీకరణకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఏదో కుంటీ సాకుచూపి,భర్త,పిల్లలకు కుల ధృవీకరణ కోసం దరఖాస్తు మంజూరు చేయగా, భార్యలు ధరఖాస్తు చేసుకుంటే నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేయడంతో వారు కార్యాలయంచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆయన వాపోయారు.

## ఆచార్య రాకేష్ శ్యామ్ప్రసాద్ మహరాజ్కు గోమాత మెమోంటోను బహుకరించిన జస్మత్ పటేల్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః భాగ్యనగర్ పర్యటనలో భాగంగా శంషాబాద్ ఏయిర్ పోర్టువద్ద ఆచార్య రాకేష్ శ్యామ్ప్రసాద్ మహరాజ్ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్ ప్రత్యేకంగా మహరాజ్నుకల్సి గోమాత జ్ఞాపికను అందజేశారు. ఆచార్య రాకేష్ శ్యామ్ప్రసాద్ మహరాజ్నుకల్సిన వారిలో ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,ఆర్.కె.జైన్, తరుణ్ మెహరాత, జయంతి పటేల్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం-భ్రమరాంభిక ఆలయంను సందర్శించిన శివస్వాములు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః భాగ్యనగర్ శివ దీక్ష స్వాములు గుడిమల్కాపూర్నుంచి శ్రీశైలం క్షేత్రంలో శ్రీభ్రమరాంబిక, శ్రీమల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఆలయాన్ని దర్శించుకున్న వారిలో బి. వేంకటేష్ శివ దీక్ష గురుస్వామి, ప్రభు పూజారి శివస్వామి,వి. శివకుమార్ శివస్వామి, రమేష్ శివ స్వామి, కొండన్న శివస్వామి, నాగరాజు తదితరులు శివస్వాములు దర్శించుకున్నారు.

# వినతి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అయోధ్య రెడ్డి ని తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమశివయ్య,కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, సహా కార్యదర్శి ఆడమ్ షఫీ కలసి, శాలరీ గ్రాంట్ కింద ఇస్తున్న జీతాలు పెన్షన్లను ట్రెజరీ నుండి 010 పద్దు ద్వారా చెల్లించాలని, హెల్త్ కార్డు గురించి వినతి పత్రం సెక్రటేరియట్ లో ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ఈ విషయము ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపినారు...

# ఎన్జీఓస్‌కాలనీలో ఆహుతులను ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

- శ్రీనివాసాచార్య, కృష్ణవేణి దంపతులకు చందన సత్కారం
- బాపనపల్లి బ్రదర్స్‌కు కళా సాఫల్య పురస్కారం
- పులిగడ్డ మంగపతిరావు దంపతులకు ఆత్మీయ సత్కారం
- పెద్దలు, కళాకారులకు సన్మానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ సమ్మక్క - సారలమ్మ జాతరను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర, రంగస్థల అభివృద్ధి సంస్థ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో, శ్రీ గణేష్ దేవాలయం ఎన్జీఓస్‌కాలనీ వారి సౌజన్యంతో పద్య నాటక రంగ సీనియర్ నటులు, దర్శకులు, ప్రయోక్త, రచయిత, శిల్పి, దేవు ధనంజయచారి నిర్వహణ, సమర్పణ, సారధ్యంలో ఫిబ్రవరి 21వ తేదీ రాత్రి కీర్తి శేషులు బలిజేపల్లి వారి సత్య హరిశ్చంద్రీయం పద్య నాటకం ఆధారంగా రూపుదిద్దుకున్న బ్రహ్మ రుషి విశ్వామిత్ర తంత్రం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయం కళా వేదికపై

జరిగింది. వడ్డీ సూర్యప్రకాష్ రంగస్థల నాటకీకరణ, దర్శకత్వం వహించిన నాటక ప్రదర్శన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ పొందిన నాటక రంగంలో లబ్ధ ప్రతిష్టులైన డాక్టర్ ఓలేటి శ్రీనివాసాచార్య శ్రీ మతి కృష్ణవేణి దంపతులకు అభినందనల చందన సత్కారం నిర్వహించారు. తెలంగాణ ముద్దు బిడ్డలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరొందిన ముఖ చిత్ర బ్రహ్మలు, నటులు, న ట కళావారసులు బాపనపల్లి బ్రదర్స్ (పరమేష్, వెంకటస్వామి ) కుటుంబాలకు కళా సాఫల్య పురస్కారం, యువ నటులు, హార్మోనిస్ట్ పులిగడ్డ మంగపతిరావు దంపుతలకు ఆత్మీయ సత్కారం అంతజేశారు. నాటక ప్రదర్శనలో దేవేంద్రుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, వశిష్టుడుగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు, విశ్వామిత్రుడుగా వి. సూర్యప్రకాష్, నారదుడు, చంద్రమతిగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, బృహస్పతిగా ఎం. రామలింగేశ్వర్‌రావు, హరిశ్చంద్రుడుగా పి. మంగపతిరావు, లోహితుడుగా పెద్దాపురం చందు, సత్యకీర్తి ఎం. నమఃశివాయ, నక్షత్రకుడుగా ఎల్. బుగ్గయ్య, వివుడుగా వి.బి.జి తిలక్, పార్వతిగా పుచ్చా హరిత, వినాయకుడుగా పి. నేహన్ శ్రీకృష్ణ, షణ్ముఖుడుగా పి. చిన్మయి శ్రీరమ్య, సంతోషిగా వలివేటి అరుణ సంహిత నటించి మెప్పించారు. నాటకానికి సంగీతం ఎన్. భాస్కర్‌రావు అందించగా, మేకప్ పరమేష్ అండ్ పార్టీ చేశారు. దృశ్య బంధనం సురేష్, లైటింగ్ అండ్ సౌండ్ ఎన్. పూర్ణచందర్‌రావు లు అందించగా వి.పి.కె బసవయ్య సహకారం అందించారని నిర్వాహకులు తెలిపారు. వీణ, నంది పోటీతలలో బహుమతులు పొందిన సాధు శ్యాంప్రసాద్, మారంరాజు రామచంద్రరావు, నందిరాజు లక్ష్మినారాయణ, యం. సాల్వాచారి, ఎ. హరినాద్, సిహెచ్‌బిఎన్ రావు, నాటక కళాకారులకు, పివికె సోమయాజులు, వేముల జైపాల్‌రెడ్డిలకు ఈ సందర్భంగా సత్కారం చేసినట్లు శ్రీ రమణ ఆర్ట్స్ వారు తెలిపారు. పి. హరిత సారధ్యంలో జరిగిన కార్యక్రమం తిలక్ వందన సమర్పణతో ముగించారు.

# అన్‌లాకింగ్ ది మిరాకిల్ ఆఫ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కాలేయం, తరచుగా మానవ శరీరం యొక్క కర్మాగారం అని పిలుస్తారు, మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడుకోవడంలో ఒక అనివార్య పాత్ర పోషిస్తుంది. ఈ విశేషమైన అవయవం అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది, ఇది శరీరం యొక్క అత్యంత సంక్లిష్టమైన మరియు అవసరమైన భాగాలలో ఒకటిగా చేస్తుంది. అయినప్పటికీ, కాలేయం వ్యాధి లేదా పనిచేయకపోవడం వల్ల రాజీపడినప్పుడు, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి మరియు ప్రాణాపాయం కూడా కలిగి ఉంటాయి. అటువంటి సందర్భాలలో, కాలేయ మార్పిడి అనేది వైద్యపరమైన అద్భుతంగా ఉద్భవిస్తుంది, ఇది చాలా అవసరంలో ఉన్నవారికి జీవనాధారాన్ని అందిస్తుంది. కాలేయ మార్పిడి అనేది ఎండ్-స్టేజ్ లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్, తీవ్రమైన అక్యూట్ లివర్ ఫెయిల్యూర్ మరియు అనేక ఇతర కాలేయ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు ప్రాణాలను రక్షించే ఎంపిక. మార్పిడి కోసం, రోగులు వారి కాలేయ వ్యాధి యొక్క తీవ్రత, శస్త్రచికిత్స కోసం మొత్తం ఫిట్‌నెస్ మరియు మానసిక సంసిద్ధత ఆధారంగా మూల్యాంకనం చేయబడతారు. కామెర్లు, రక్తవు వాంతులు, ఉబ్బరం, మగత లేదా అస్తవ్యస్తత వంటి లక్షణాలతో బాధపడుతున్న రోగులు వెంటనే కాలేయ మార్పిడి నిపుణుడిని సంప్రదించాలి అని చెన్నైఎం జి ఎం హెల్త్‌కేర్, డైరెక్టర్,కాలేయ మార్పిడి సర్జన్ డాక్టర్ త్యాగరాజన్ చెప్పారు.

# పవర్‌బోర్ నిర్మాణ పనులు ప్రారంభం : కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ లో రూ. 6.50లక్షల నిధులతో నూతన పవర్ బోర్ నిర్మాణాన్నిశుక్రవారం గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ ప్రారంభించారు. పవర్ బోర్ పనులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఎంపీ లాడ్స్ ఫండ్స్ ప్రత్యేక నిధుల నుండి కెటాయించారు.కార్పొరేటర్ పావనితోపాటు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పూర్వ అధ్యక్షులు ఏ.పావని వినయ్‌కుమార్,అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్మూర్తి,కార్యదర్శి సూర్యప్రకాశ్,బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, నర్సింగ్‌రావు,ప్రకాశ్,యాదవ్,ఆకుల సురేందర్,నవీన్‌కుమార్, జి.అరుణ్, గోపి, సత్యేందర్ పాల్గొన్నారు.ఈ కమ్యూనిటీ హాల్‌ను కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి,ఎం.పీ డా.కే.లక్ష్మణ్ ఇటీవలే ప్రారంభించారు.

# దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అత్యంత అవసరం : చింతా ప్రవీణ్ కుమార్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలను నష్టపరుస్తూ చేసిన అరాచకాలను గుర్తించిన ప్రజలు ఒక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని,తెలంగాణ ప్రజా సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆ దిశలో విజయవంతంగా పనిచేస్తున్నారని, అలాగే జాతీయస్థాయిలో బిజెపి పార్టీ అవలంబిస్తున్న విధానాలతో దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర కష్టనష్టాలకు గురై 60 సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారని ఎర్రమంజిల్ లోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చింత ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తున్న తనతో పాటు దేశ ప్రజలందరూ ఆ శుభ సందర్భం కోసం ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా టికెట్టు ఆశిస్తున్న చింతా ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం ఇస్తే విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తాను వరంగల్ పార్లమెంటు స్థానాన్ని గెలిచి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తానని తెలియజేశారు.

# రంగస్థల కళాకారుడు కాశీభట్ల క్రిష్ణశాస్త్రి ఇకలేరు..



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ఃగాంధీనగర్ ఎస్ ఆర్టీ క్వార్టర్స్‌లో ఉండే ప్రముఖ రంగస్థల కళాకారుడు కాశిభట్ల క్రిష్ణశాస్త్రి (77) గురువారం అనారోగ్యంతో తనువు చాలించారు.వీరు గతంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఉద్యోగం చేసారు . ఉద్యోగ సంఘాల నేతగా కూడా బాధ్యతలు నిర్వహించారు. చింతామణి, ,గయోపాఖ్యానం నాటకాల్లో తరచూ నటించేవారు వివిధ పాత్రల్లో రాణించారు., అర్జునుడు, క్రిష్ణుడు,వెంకటేశ్వరస్వామి తదితర పాత్రలకు మంచి పేరు తెచ్చుకున్నారు.గాన సభలో గతంలో జాయింట్‌సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు.కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ అయి క్రిందపడిపోవడంతో మెదడులో రక్తం గడ్డకట్టడం జరిగి చికిత్స తీసుకున్నారని ,గత నెలరోజులుగా అనారోగ్యంతో ఉన్నారని కుటుంబసభ్యులు తెలిపారు.. గురువారం ఉదయం 5గం.లకు కళాలోకాన్ని ఒంటరిని చేసి దూరతీరాలకు తరలి వెళ్ళాడు కాశీభట్ల క్రిష్ణశాస్త్రి,రంగస్థల కళాకారులను ప్రోత్సహించేవారు.గానసభకు క్రమం తప్పకా వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేవారు.క్రిష్ణశాస్త్రి ఆకస్మికమృతికి రంగస్థల కళాకారులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.రంగస్థల కళాకారులు క్రిష్ణశాస్త్రికి ఘననివాళులు అర్పించారు.గురువారం సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని క్రిష్ణశాస్త్రి కుటుంబసభ్యులను ఓదార్చారు.క్రిష్ణశాస్త్రి ఆత్మకు శాంతి కలగాలని రంగస్థల కళాకారులు నివాళులు అర్పించారు.పాల్గొన్నకళాకారులు వీరే-జంగయ్యగౌడ్,ఉమామహేశ్వరరావు, వెంకట్రాయశర్మ, సుబ్బారావు,రమణ,రేవతి రామకృష్ణ రాజ్‌కుమార్ నివాళులు అర్పించారు.

# ఎయిర్‌టెల్ హైదరాబాద్‌లో తన రిటైల్ ఫుట్ ప్రింట్‌ను బలోపేతం చేసింది

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత దేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతి ఎయిర్టెల్, హైదరాబాద్ నగరంలో పద్దెనిమిది, నెక్స్ట్-జెన్ కంపెనీ యాజమాన్యంలోని స్టోర్లను ప్రారంభించినట్లు శుక్రవారం ప్రకటించింది. బోడుప్పల్ ఎన్జీఎస్, మై హోమ్ జ్యువెల్, మౌలాలి, బీఎన్ రెడ్డి,అల్వాల్, రామాంతపూర్, గాజుల రామారం, కేపీహెచ్బీ-3, బీరంగూడ, ప్రగతినగర్, బాచుపల్లి, అల్కాపురి 2, కృష్ణానగర్, నాచారం, సరూర్ నగర్, సైనిక్పురి, దమ్మాయిగూడలో కొత్త స్టోర్లు అందుబాటులోకి వచ్చాయి. కర్మన్ఘాట్ ఎయిర్టెల్ యొక్క రిటైల్ ఉనికిని బలోపేతం చేస్తుంది. వినియోగదారులకు అసమానమైన సేవా అనుభవాన్ని అందిస్తుంది. స్టోర్లు ఎయిర్టెల్ యొక్క అత్యాధునిక సాంకేతికతలను దాని పోర్ట్ఫోలియో అంతటా కూడా ప్రదర్శిస్తాయి. శ్రేష్ఠతను సృష్టించడం జీవితాంతం కస్టమర్లను గెలుపొందడం అనే ఇతివృత్తంతో రూపొందించ బడిన ఈ పొరుగు దుకాణాలు ఎక్స్ స్ట్రీమ్ ఎక్స్ సేఫ్, 5జీ ప్లస్ మొదలైన వాటితో సహా ఎయిర్ టెల్ యొక్క మొత్తం శ్రేణిని ప్రదర్శిస్తాయి. అసమానమైన సేవా అనుభవాన్ని అందించే లక్ష్యంతో, స్టోర్-సిబ్బంది, మొబైల్, బ్రాడ్బ్యాండ్ డిటిఎచ్ తో సహా ఎయిర్ టెల్ యొక్క అన్ని పోర్ట్ఫోలియోలో కస్టమర్ ప్రశ్నలను పరిష్కరించడానికి 'ఎయిర్ టెల్ స్నేహితులు' శిక్షణ పొందారు. విస్తరణపై వ్యాఖ్యానిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, భారతీ ఎయిర్టెల్ సిఈఓ శివన్ భార్గవ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మేము భారీ రిటైల్ విస్తరణను ప్రారంభించినందున కస్టమర్ అబ్సెషన్ ఎయిర్టెల్లో మమ్మల్ని నడిపించే ప్రధాన సిద్ధాంతంగా కొనసాగుతోంది. అన్ని కస్టమర్ అవసరాలకు ఒకే-స్టాప్ షాప్గా, ఈ పొరుగు దుకాణాలు మొబైల్, బ్రాడ్బ్యాండ్, డిటిఎచ్ మొదలైన వాటితో సహా సమగ్రమైన సేవలను అందిస్తాయి. తెలంగాణ రాష్ట్రం మాకు పెద్ద ఫోకస్ మార్కెట్గా కొనసాగుతోంది. మేము పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తాము. ఈ మార్కెట్ లోఎయిర్టెల్ గత రెండు సంవత్సరాలుగా తన ఆఫ్లైన్ ఉనికిని పెంచుకుంటూ, దేశంలో దాని రిటైల్ ఉనికిని పటిష్టం చేసుకుంది. ప్రస్తుతం కంపెనీకి జాతీయ స్థాయిలో 1500 స్టోర్లు ఉన్నాయి.

# ఎమ్మెల్యే లాస్యనందిత మృతి..నివాళులు అర్పించిననేతలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఓఆర్‌ఆర్‌పై కారుప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఆకస్మిక మరణంపట్ల ముషీరాబాద్‌లో అన్నిపార్టీల నేతలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.మాజీ ఎమ్మెల్యే సాయన్నకూతురుగా ప్రజానేతగా ఆమె ఎదిగారని నేతలు గుర్తుచేసుకున్నారు.ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్,రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ యువ ఎమ్మెల్యే లాస్యనందిత మరణం దురదృష్టకరమని అన్నారు.లాస్యనందిత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి ముషీరాబాద్ జర్నలిస్టులందరూ నివాళులు అర్పించారు.

# రాష్ట్రంలో ఆరు గ్యారంటీలే ఆలంబనగా ప్రభుత్వం అడుగులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఆరు గ్యారం టీలే ఆలంబనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు వేస్తుందని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ దేవేందర్ నగర్ లో వివిధ పార్టీల నుండి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృఎద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై ఎస్. కె.ఆఫ్జల్, రియాజ్ ఖాన్, మాస్టర్ సాబ్, ముక్తార్ అహ్మద్, మొహ్మద్ జాకీర్ వారి మిత్రబృఎందంతో 200 మంది కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 125 డివిజన్ దేవేందర్ నగర్ మైనారిటీ టీం ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో ఇప్పటికే 2 గ్యారంటీలు అమలు చేశామని అన్నారు. మార్చ్ నెల నుండి 2 గ్యారం టీలు అమలు అవబోతున్నాయని తెలియజేసారు. ఈ 6 గ్యారంటీలు ప్రతిఒక్కరికి అందేలా కార్యకర్తలు అందరు పని చేయాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకునే దిశలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా పని చేయాలని పిలువునిచ్చారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని అభినందించిన శిరీష సత్తూర్



హైదర్ నగర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లా పరిషత్తు చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ ఘనంగా సత్కరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ విస్తృఎత స్థాయి సమావేశంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ మహిళ నాయకురాలు శిరీష సత్తూర్ మర్యాద పూర్వకంగా కలసి శాలువ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మిని, మనమ్మ, లీలా, శ్రీనివాస్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తమ ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యాన్ని నివారించి ,బీటీఎన్జీవో గచ్చిబౌలి మార్క్స్ హౌసింగ్ సొసైటీకి స్థలాలు తమకు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి లు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ 1991లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను సైతం వెనక్కి తీసుకొని తమకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఈ విషయమై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసేందుకు పలుమార్లు ప్రయత్నించిన, అవకాశం దొరకలేదని వెల్లడించారు. దీని కారణంగా తాము గత ఎన్నికల్లో కాంగ్రెస్ పై తమకున్న నమ్మకంతో గెలిపించుకున్నామని వివరించారు. కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇళ్ల స్థలాలను తమకు ఇప్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరామని చెప్పారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి తమ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జి సూర్యకళ, ఎస్ వేణుగోపా లస్వామి, కే యాదగిరి, కే లక్ష్మణరావు, డి పవన్ కుమార్, ఝాన్సీ రాణి ,ఝాన్సీ లక్ష్మీబాయి, రామనాథ శెట్టి, స్వర్ణ కుమారి, జయసేనారెడ్డి, శ్రీదేవి, అబ్దుల్ సాదిక్, పి కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన వేణుగోపాల స్వామి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశిస్తున్న వేణుగోపాల్ స్వామి ఈ రోజు చారిత్రాత్మకమైన నాంపల్లిలోని యుసిఫ్ బాబా దర్గాను సందర్శించి సంప్రదాయబద్ధంగా చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా నిర్వాహకులు ఆయనకు దర్గా సాంప్రదాయ స్వాగతం పలికారు. పూజా సామాగ్రి, గంధం కలశంతో వేణుగోపాల్ స్వామి ప్రదక్షణలు నిర్వహించారు. అనంతరం సమాధుల మీద ప్రత్యేక ఛాదర్‌లను, పూలమాలలను సమర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ స్వామి మాట్లాడుతూ యూసుఫ్ బాబా దర్గా హిందూ, ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ 4 శాతం రిజర్వేషన్ ఇస్తానన్న కేసీఆర్ వాళ్లను మోసం చేశారు. ఓట్లు దండుకున్నారు అని తెలిపారు. పార్లమెంట్నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ చేరుకున్న విజయ సంకల్ప యాత్ర

## బిఎన్‌రెడ్డినగర్‌లో స్వాగతం పలికిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి శ్రేణులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి ఎల్బీనగర్ నియోజకవర్గానికి చేరకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం నియోజకవర్గం నుంచి ఎల్బీనగర్ నియోజకవర్గానికి వచ్చే యాత్రకు బిఎన్‌రెడ్డినగర్ లో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వాగతం పలికారు. బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ రహదారి భారత్ పెట్రోలియం బంక్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక ఏర్పాటు చేసిన నాయకులు పూల వర్షం కురిపిస్తు విజయ సంకల్ప యాత్ర నాయకులకు స్వాగతం పలికారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్‌ను తీర్చి దిద్దాలన్న సంకల్పంతో, దేశ రక్షణతో పాటు దేశ ప్రజల విశ్వాసాలను కాపాడడం కోసం ముందుకు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ఈ దేశానికి అవసరం అని, మోదీ అభివృద్ధిని, సంక్షేమ పథకాలకు ప్రజలకు సంపూర్ణంగా తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర బిఎన్‌రెడ్డినగర్‌కు చేరుకోవడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్త చేశారు. యాత్రకు స్వాగతం పలకడానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని తెలిపారు. ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డిలు రాగా, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షులు సామ రంగారెడ్డి బిజెపి నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోకవర్గంలోని బిజెపి కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సంతోష్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌ని మూసివేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

**-నిబంధనను ఉల్లంఘించి నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు -స్టేట్ సిలబస్‌కు అనుమతి పొంది సిబిఎస్ఇ సిలబస్ బోధన -తల్లిదండ్రులను మోసం చేయడమే కాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు -రంగారెడ్డి జిల్లా డిఇఓ సుశీందర్ రావుకు ఫిర్యాదు చేసిన సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ -ఇండియా అధ్యక్షులు చామకూర రాజు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం మాదాపూర్ ఏరియాలోని సంతోష్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. మనసురాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాడు కొంగరకలంలోని రంగారెడ్డి జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సంతోష్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ పై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి శేర్లింగంపల్లి మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య పాఠశాల యాజమాన్యంతో కుమ్మకు అయ్యి నిబంధనలు ఉల్లంఘిస్తూ అనుమతులు ఇచ్చారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా స్టేట్ సిలబస్ అనుమతులు తీసుకుని ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిస్తూ, సీబీఎస్ఈ సిలబస్ బోధిస్తున్నారని వారు ఆరోపించారు. తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్వహిస్తున్న భవనానికి అనుమతికి సంబంధించి జిహెచ్ఎంసి, అగ్నిమాపక శాఖ, ట్రాఫిక్ ఎన్ఓసీలు తీసుకోకుండానే అనుమతులు ఇచ్చినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు తెలిపారు.రంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఈ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని పక్షంలో జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని, ఈ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కైన అధికారులు సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు.

# ఎన్సెఫాలిటిస్ ఇంటర్నేషనల్

**ప్రాణాంతకమైన మెదడు పరిస్థితి చాలావరకు అత్యవసర పరిస్థితుల్లో తప్పిపోతుంది : విభాగం ఆరోగ్య నిపుణులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రాణాంతక మెదడు వాపు, మెదడువాపు వ్యాధిని తప్పుగా నిర్ధారించడం వల్ల చాలా మంది ప్రమాదంలో ఉన్నారని ఇటీవలి సర్వే వెల్లడించింది. సర్వే చేయబడిన భారతీయ అత్యవసర వైద్య నిపుణులలో సగానికి పైగా సాధారణ లక్షణాలతో ప్రదర్శించబడినప్పుడు కూడా ఎన్సె ఫాలిటిస్ను సంభావ్య రోగనిర్ధారణగా తప్పిపోయారు.

సర్వేలో పాల్గొన్న వారిలో చాలామంది ఎన్సెఫాలిటిస్ యొక్క తీవ్రతను తక్కువగా అంచనా వేస్తున్నారు, 62% మంది ఎన్సెఫాలిటిస్ను ఆలస్యంగా గుర్తించడం మరియు చికిత్స చేయడం వలన సాధ్యమయ్యే రోగి ఫలితంగా మరణాన్ని ర్యాంక్ చేయలేదు. ఈ అవగాహన లేకపోవడం వల్ల రోగనిర్ధారణ మరియు చికిత్స ఆలస్యం అవుతుంది మరియు పేద రోగి ఫలితం మరణాల రేటు 40% వరకు చేరుకుంటుంది, అయితే బతికి ఉన్నవారు తరచుగా బలహీనపరిచే దీర్ఘకాలిక వైకల్యాలను అనుభవిస్తారు.అత్యవసర వైద్య నిపుణులలో సగం (45%) కంటే తక్కువ మంది ఎన్సెఫాలిటిస్ను గుర్తించడంలో విశ్వాసం కలిగి ఉండగా, 83% మంది కొంతవరకు లేదా గట్టిగా వారు మరింత శిక్షణ నుండి ప్రయోజనం పొందుతారని అంగీకరించారు. వైద్య పరిజ్ఞానంలో ఈ క్లిష్టమైన అంతరం చాలా మందిని ప్రమాదంలో పడేస్తుంది.ఫిబ్రవరి 22, ప్రపంచ మెదడువాపు దినోత్సవం నాడు, ఎన్సెఫాలిటిస్ ఇంటర్నేషనల్ ప్రజలలో మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులలో మెదడువాపు వ్యాధి లక్షణాలపై అవగాహన మరియు గుర్తింపును పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ధరించింది.ఎన్సెఫాలిటిస్ ఇంటర్నేషనల్ ఆరోగ్యం, వైద్యం అందించడానికి పని చేయడానికి కట్టుబడి ఉంది.ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న శిక్షణ పొందిన నిపుణులు మరియు ఎన్సెఫాలిటిస్ను ప్రపంచ ప్రాధాన్యతగా మార్చడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యుహెచ్ఓ) వంటి అంతర్జాతీయ వాటాదారులతో సహకరించడం కొనసాగిస్తారు.ఎన్సెఫాలిటిస్ ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి ఒక వ్యక్తిని ప్రభావితం చేస్తుంది. మోటార్ న్యూరాన్ డిసీజ్ (ఏంఎన్డి), మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎంఎస్) కంటే ఎక్కువ సంభవం రేటును కలిగి ఉంటుంది. అయినప్పటికీ, 80% మందికి దాని గురించి తెలియదు

# టీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలు, కుంభకోణాలపై సిబిఐ విచారణను మరిచిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నాలుగవ రోజు విజయ సంకల్ప యాత్ర సందర్భంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో స్థానిక గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో నిర్మల్ బిజెపి ఎమ్మెల్యే, పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.. ఈ సమావేశంలో అధికార కాంగ్రెస్, గత పాలకులు టీఆరెఎస్ ప్రభుత్వాల మీద విరుచుకుపడ్డారు.

నరేంద్ర మోడీ నాయకత్వంలోనే భారత్ ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందనీ, ఇప్పుడు వస్తున్న సర్వేల్లో భారీ మెజారిటీతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, మన చేవెళ్ల నుండి కూడా విశ్వేశ్వర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలనీ పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రజలు ఒక అవినీతి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారనీ, కానీ ప్రస్తుత ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహించేలా ప్రవర్తిస్తుందనీ దుయ్యబట్టారు.

★ టీఆర్ఎస్. ప్రభుత్వం చేసిన అక్రమాల మీద, కుంభకోణాల మీద సిబిఐ విచారణ చేపిస్తా అన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ విషయాన్ని మరిచిపోయి గత ప్రభుత్వానికి మద్దతు గా నిలుస్తున్నాడనీ మండిపడ్డారు.

★ బి ఆర్ ఎంపీ రంజిత్ రెడ్డి గత ప్రభుత్వంలో చేసిన అన్యాయాలు, అక్రమాలు, కబ్జాలు అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తామని, షేక్ పేట్ గ్రామంలో 4 ఎకరాలలో ఉన్న హనుమాండ్ల గుడిని కూలగొట్టి, దేవుని భూములను కూడా వదలని నువ్వు విశ్వేశ్వర్ రెడ్డి గారి మీద బురద చల్లడం హాస్యాస్పదమని, మొక్కజొన్నల కొనుగోళ్ల కుంభకోణం, వందల ఎకరాల ను మింగిన మీకు అవినీతి మీద మాట్లాడే అర్హత లేదనీ, విశ్వేశ్వర్ రెడ్డి గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే బొంద పెడతామని హెచ్చరించారు.

★ కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక పట్నం సునీత ను అభ్యర్థిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తుందనీ, భర్త టీఆరెఎస్ లో ఉండగా, భార్యకు కాంగ్రెస్ లో టిక్కెట్ ఇస్తున్నారు అంటే ఆ రెండు పార్టీల రహస్య ఎజెండా మనకు అర్థం అవుతుందనీ ఎద్దేవా చేసారు.చేవెళ్ల మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శివాజీ జయంతి 19, భారతదేశాన్ని మొత్తము ఒక జాతీయ వాదంతో మొత్తము కలిపిండు ఎన్నో యుద్ధాలలో విజయం సాధించిండు తంజావూర్ నుంచి ఢిల్లీ అధిష్టానం తరలించిండు అదే స్ఫూర్తి తోటి 20 తారీకు నాడు ఈ విజయ సంకల్ప యాత్ర మొదలైంది ఈ నాలుగో రోజులలో ఇప్పటివరకు పరిగి, తాండూర్, వికారాబాద్, చేవెళ్ల అయిపోయింది నిన్న మహేశ్వరం అయిపోయింది. ఈ యాత్ర శేరిలింగంపల్లిలో ముగుస్తుందన్నారు. బిజెపి పార్టీ స్ట్రాటేజి చాలా సులువుగా ఉంటది. బూత్ అధ్యక్షులు బలంగా ఉంటే ఆ కాండిడేట్ గెలుస్తారు. వేరే రాజకీయ పార్టీ లాగా పైసలైన విస్కీ, బాటిల్ మీద ఆధారపడి ఉండదు. ఇది పార్టీ ఎక్కడ చూసినా గత 30 ఏళ్ల ఒకటే డైరెక్షన్ పెరుగుతున్నది. మోడీ గారు గురించి దేశానికి ఏం చేసిందో ఈ జాతీయవాదం ప్రచారం చేస్తున్నందుకు మాకు అర్థమవుతుంటది. ఈరోజు బిజెపికి దాదావు ప్రతి ఎంపీ సీట్ల కోసం ఇద్దరు ముగ్గురు పోటీగా ఉన్నారు, కానీ ఇతర పార్టీలకు అసలుకు క్యాండిడేట్ ఏ లేరు, ఉన్న క్యాండిడేట్స్ లే పారిపోతున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ సిట్టింగ్ క్యాండిడేట్స్ పారిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు, లేకుంటే బిఆర్ఎస్ నుంచి ఇంపార్టెంట్ క్యాండిడేట్స్ ని నిలపెడదామని చూస్తున్నారు. కానీ బీజేపీకి మాత్రము ప్రతి దగ్గర క్యాండిడేట్స్ ఉన్నారు. కొన్ని కొన్ని జాగాల దగ్గర ఇద్దరు, ముగ్గురు కూడా కాండిడేట్స్ ఉన్నారు. వచ్చే ఎన్నికలు ఇది ముఖ్యంగా మోడీ వర్సెస్ రాహుల్ బాబు లేకుంటే మోడీ వర్సెస్ కల్వకుంట్ల కుటుంబం వలే ఉన్నది. సమాధానం అందరికీ తెలుసు 400 సీట్లు కూడా వస్తాయి. ★ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, బాజీ మహేష్ యాదవ్, విఠల్, బొక్క బాల్ రెడ్డి, ప్రేమ్ రాజు, వై శ్రీధర్, జనార్దన్, బాబురావు, నిఖిల్, విజయ్ కుమార్, విక్రమ్ చారి, కొమురయ్య, ఖాసిం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ది ఉదైతి ఫౌండేషన్ మరియు సెడా ఆధ్వర్యంలో లింగ అసమానతను వెలికితీత

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ది ఉదైతి ఫౌండేషన్, సెంటర్ ఫర్ ఎకనామిక్ డేటా అనాలిసిస్ (సెడా) సహకారంతో ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ హెచ్ఆర్ మేనేజర్స్ సర్వే నివేదికను ఆవిష్కరించింది, ఇది ప్రకటనలకు మరియు వాస్తవాలకు మధ్య గణనీయమైన వ్యత్యాసాన్ని హైలైట్ చేస్తుంది. కార్పొరేట్ భారతదేశంలో లింగ వైవిధ్య కార్యక్రమాలలో ప్రభావవంతమైన డేటాను నడపడానికి గోద్రెజ్ డేఇ ల్యాబ్స్, సెంటర్ ఫర్ ఎకనామిక్ డేటా అనాలిసిస్, అశోక విశ్వవిద్యాలయం మరియు దస్రా భాగస్వామ్యంతో ది ఉదయి ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడిన ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ సమ్మిట్‌లో ఈ అధ్యయనం వెల్లడింపబడింది.

73 శాతం భారతీయ సంస్థలు లింగ వైవిధ్య లక్ష్యాలను నిర్దేశించినప్పటికీ, కేవలం 21శాతం మాత్రమే మద్దతు వ్యూహాలను కలిగి ఉన్నాయి, 55 శాతం సంస్థలు మహిళల అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించగా, కేవలం 37శాతం మంది మాత్రమే నియామకంలో లింగ అసమానతలను పరిష్కరిస్తున్నారు, చట్టపరమైన సమ్మతి అంతరాలు: 59 శాతం సంస్థలు తప్పనిసరి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు లేవు, 37శాతం ప్రసూతి సెలవు ప్రయోజనాలను అందించడంలో విఫలమయ్యాయి మరియు 17.5 శాతం మాత్రమే పిల్లల సంరక్షణ సౌకర్యాలను అందిస్తాయి, నియామకంలో లింగ పక్షపాతం: కెరీర్ బ్రేక్‌లు మహిళల ఎంపిక అవకాశాలను 24 శాతం పాయింట్లు తగ్గిస్తాయి.ది విమెన్ ఇన్ ఇండియా ఇంక్ సమ్మిట్ అనేది ఒక కీలకమైన వేదిక, ఇది పరిశ్రమ నాయకులను ఒకచోట చేర్చి కార్యాచరణకు పూనుకుంది. స్త్రీ పురుషులు కలిసి పనిచేసే ప్రదేశాలలో లింగ భేదాలను, అసమానతలను అక్కడి నుండి తరలించడంలో సహాయపడే సంభాషణలు ఈ సందర్భంగా చోటుచేసుకున్నాయి అని ఉదయి ఫౌండేషన్ సిఈవో పూజా శర్మ గోయల్ వ్యాఖ్యానించారు. ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ ప్రాజెక్ట్, ప్రైవేట్ రంగ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలపై దృష్టి సారించి, ఉత్తమ విధానాలను అవలంబించడం మరియు విధానాన్ని రూపొందించడం, తద్వారా మహిళల నియామకం, నిలుపుదల మరియు అభివృద్ధిని మార్చడం ముఖ్య ఉద్దేశ్యం. ఈ అధ్యయనం ఎఫ్‌యంసిజి, ఫార్మా, రిటైల్, ఐటి సహా వివిధ రంగాలలోని 200 మంది సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్‌లకు ఆన్‌లైన్ సర్వేలను నిర్వహించింది, తద్వారా ఉద్యోగ స్పెక్ట్రమ్‌లోని లింగ వైవిధ్య విధానాలు మరియు అభ్యాసాల ల్యాండ్‌స్కేప్‌ను సమగ్రంగా అర్థం చేసుకుంది.



# రుచికరమైన వంట కోసం ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రస్తుత జీవనశైలి మరియు పని ఒత్తిళ్లు మన ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. మన బిజీ షెడ్యూల్‌ల మధ్య మన ఆరోగ్యంకు ప్రాధాన్యత ఇవ్వడంలో కూడా మనం తరచుగా విఫల మవుతున్నాము. ఇది మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం వంటి అనేక జీవనశైలి సంబంధిత వ్యాధులకు దారి తీస్తుంది. అదృష్టవశాత్తూ, మన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితులను చాలా వరకు నివారించవచ్చు. పరిగణించవలసిన ముఖ్యమైన మార్పు ఏమిటంటే ఆహార తయారీకి సరైన పరిమాణం మరియు వంట నూనె రకాన్ని ఎంచుకోవడం ! ఇంకా, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం మరియు యాంటీ ఆక్సిడెంట్లు వంటి నిర్దిష్ట పోషకాలతో కూడిన కొన్ని ఆహారాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, ఆహార మార్పులకు వ్యక్తిగత ప్రతిస్పందనలు మారవచ్చని గుర్తించడం చాలా ముఖ్యం. అందువల్ల, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నిర్వహించడం, ఒత్తిడిని తగ్గించడం మరియు తగినంత నిద్ర పోవటం వంటి మొత్తం ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా అవసరం. ఒకే తరహా అంశాల కంటే సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం మొత్తం ఆరోగ్యం మరియు శక్తిని కాపాడుకోవడంలో కీలకం. ఈ సందర్భంగా ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్, సేల్స్, మార్కెటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ , ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ కేవలం వంటకు అవసరమైనది కాకుండా, ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులకు విశ్వసనీయ మిత్రుడిగా మారింది. ఉత్పత్తి శ్రేష్ఠతకు మించి, బ్రాండ్ దాని పోషక విలువలు మరియు సహజ యాంటీఆక్సిడెంట్‌లను సంరక్షించడానికి దాని నూనెను నిశితంగా మూలం చేస్తుంది మరియు ఉత్పత్తి చేస్తుంది. 10000+ ఒరిజానాల్, టోకోఫెరోల్ మరియు టోకోట్రియనాల్‌లతో కూడిన రైస్ బ్రాన్ ఆయిల్స్ యొక్క సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు పూర్తిగా స్వీకరించగలరని ఈ అంకితమైన విధానం నిర్ధారిస్తుంది, ఇవి సహజ యాంటీఆక్సిడెంట్‌లు, చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో మరియు మంచి కొలెస్ట్రాల్) నిర్వహించడంలో సహాయపడతాయి. విలువైన జ్ఞానం మరియు వనరులను అందించడం ద్వారా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి, ప్రజలు నియంత్రణతో సమతుల్య ఆహారం తీసుకోవాలి, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ వంటి సరైన వంట నూనెను ఉపయోగించాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, తగినంత విశ్రాంతి మరియు నిద్ర, మరింత శక్తివంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి.అని అన్నారు.

# ఓక్రిడ్జ్ విద్యార్థులకు వివిధ విశ్వవిద్యాలయాల ఆఫర్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ ః అకడమిక్ ఎక్సలెన్స్, విద్య పట్ల నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (బాచుపల్లి) విద్యార్థులు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుంచి ప్రారంభ ఆఫర్లు అందుకున్నారు. ఈ విజయం విద్యార్థుల అంకితభావం, విద్యా నైపుణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకు అగ్రగామిగా నిలిపింది.

2023లో సీబీఎస్ఈ, ఐబీడీపీ విద్యార్థులు చాలా మంది ఇప్పటికే ఆయా సంస్థల నుంచి ఆఫర్లు వచ్చాయి. ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆఫర్లను అందించిన ప్రతిష్టాత్మక సంస్థలలో యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, అమ్హెర్స్ట్, యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా – ట్విన్ సిటీస్, వర్జీనియా కామన్వెల్త్ యూనివర్శిటీ, డ్రెక్సెల్ యూనివర్సిటీ, టెంపుల్ యూనివర్శిటీ, ఓపీ జిందాల్ యూనివర్శిటీ తదితర ఉన్నాయి. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ కరికులమ్ హెడ్ షాలిని మాట్లాడుతూ ఈ విజయం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు అందుకున్న ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు వారి అసాధారణ అకడమిక్ చతురత, అభ్యాసన పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని అంతర్జాతీయ పాఠ్యప్రణాళిక హెడ్ అనురాధ మాట్లాడుతూ గ్లోబల్ అకడమిక్ ల్యాండ్‌స్కేప్‌లో ఈ విజయానికి ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. ఈ ఆఫర్లు విద్యార్థుల మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఓక్రిడ్జ్ నిబద్ధతకు తార్కాణమన్నారు. నేర్చుకోవడం పట్ల ఉన్న మక్కువను తెలియజేస్తుందన్నారు. ఈ విజయం విద్యార్థులను విద్యాపరంగానూ వ్యక్తిగతంగానూ సిద్ధం చేయడంతో పాటు ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో పాఠశాల అచంచలమైన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలపై అభినందించారు. విద్యార్థులు అందుకున్న ఈ ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు అసాధారణ ప్రతిభ, సంకల్పం, పట్టుదలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఎంతో గర్వంగా ఉందన్నారు.

డాక్టర్ కావాలనుకున్న డీపీ2 విద్యార్థి ఇషా మట్టా ప్రపంచంలోని 12 పైగా విశ్వవిద్యాలయాల నుంచి ఆఫర్లను అందుకుంది. ఈ సందర్భంగా ఇషా మాట్లాడుతూ ఓక్రిడ్జ్ ఒక మార్గదర్శకురాలిగా వ్యవహరించిందన్నారు. టీఈడీఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు, నాయకత్వ పాత్రలతో నాకు సాధికారత ఇచ్చిందన్నారు. ఇక్కడ ఎంతో నేర్చుకున్నానని తెలిపారు.

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి గురించి

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్‌లో సభ్యుడు. ఇది 33 దేశాలలో 85 పాఠశాలలను కలిగి ఉంది. గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగంగా ఓక్రిడ్జ్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న సంఘం నుంచి ప్రయోజనం పొందుతారు. విస్తృతమైన వనరులతో పాఠశాలలు అత్యుత్తమ బోధన, అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేసే అసమానమైన ప్రపంచ అవకాశాలకు అందిస్తారు.

ఓక్రిడ్జ్ బాచుపల్లి హైదరాబాద్‌లోని 3వ బెస్ట్ ఇంటర్నేషనల్ స్కూల్‌గా నిలిచింది. టైమ్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ర్యాంకింగ్ 2023 ప్రకారం నార్త్‌వెస్ట్ రీజియన్‌లో నెంబర్ వన్ పాఠశాలగా ప్రతిష్టాత్మకమైన టైటిల్ కలిగి ఉంది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 21-22 ద్వారా హైదరాబాద్, తెలంగాణలోని టాప్ 3 ఇంటర్నేషనల్ డే స్కూల్స్‌లో కూడా గుర్తింపు పొందింది.



గాంధీనగర్ లోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించింది తూఫాన్ ఫౌండేషన్ సంస్థ. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ్యులు డా.లక్ష్మణ్ తనయుడు రాహుల్ కోవ మరియు సామాజిక వేత్త దోనేటి సత్యం పాల్గొని ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక(ఫీజ్) సహాయం నగదు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి తాడెపల్లి శ్రీనివాస్ తూఫాన్ సంస్థ భవిష్యత్తులో చేయబోయే స్వచ్ఛంద సేవ కార్యక్రమానికి స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. నేటి తరం యువత ఉద్యోగం ... సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం ముదావహని రాహుల్ కోవ పేర్కొన్నారు. తూఫాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హై స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తోలువునూరి రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్ గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః

# ఎన్ఇఐఎహెచ్‌లో సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:షిల్లాంగ్‌లోని ఎన్.ఈ.ఐ. ఏ . హెచ్ వద్ద పెరిఫెరీ రోడ్‌తో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్ మరియు సరిహద్దు గోడకు శంకుస్థాపన చేస్తున్నప్పుడు సోనోవాల్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించాడు ఈశాన్య ప్రాంతంలో హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాని పెంచడానికి మోడీ ఆధ్వర్యం లో నీ కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఎన్. ఈ .ఐ.హెచ్145 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడిని పెట్టినట్లు కేంద్ర మంత్రి సోనోవల్ తెలిపారు.

2023-24 సామర్థ్య విస్తరణ కోసం సర్బానంద సోనోవాల్ ఎన్. ఈ .ఐ. ఏ.హెచ్ ఆయుర్వేద మరియు హోమియోపతి పెరిఫెరల్ ఓ .పి.డి ని తూర్పు ఖాసీ హిల్స్‌లోని స్మిట్‌లో ఏర్పాటు చేసి, 20 సంవత్సరాల నుండి ప్రజలకు సహాయం చేస్తుందనీ తెలిపారు.సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ భారతదేశంలో నయం కాని రోగాలను, భారతదేశం ద్వారా నయం చేయడం ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు .

సర్బానంద సోనోవాల్ ఈరోజు నగరంలోని మౌద్‌లాంగ్‌డియాంగ్‌లోని క్యాంపస్‌లోని నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు హోమియోపతి లో సామర్థ్యాన్ని పెంచడానికి బహుళ ప్రాజెక్టులను ప్రారంభించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్, అలాగే ప్రవేశ మరియు నిష్క్రమణ గేట్లతో సహా ఎక్స్‌టెమల్ ఎలక్ట్రిఫికేషన్‌తో పూర్తి చేసిన పెరిఫెరీ రోడ్‌తో సరిహద్దు గోడకు పునాది రాళ్లను వేసిన గెస్ట్ హౌస్ వేల్‌ను ఆయుష్ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ఎన్.ఈ.డి. ఏ . హెచ్ వద్ద సామర్థ్యం పెరగడంతో, సాంప్రదాయ ఔషధం యొక్క ప్రతి సూత్రీకరణకు శాస్త్రీయ ఆధారాలతో రుజువును స్థాపించడానికి మేము ప్రయత్నిస్తున్నందున, నేర్చుకోవడానికి, సహకరించడానికి మరియు బలాన్ని పెంచుకోవడానికి మాకు ఒక ప్రత్యేకమైన అవకాశం ఉంది. ఈ సంస్థ ఇప్పటికే ఆయుర్వేదం మరియు హోమియోపతిలో దాదాపు వెయ్యి మంది నిపుణులకు శిక్షణనిచ్చిందని ఇది గొప్ప విషయం అని అన్నారు. ఈ ప్రాంతంలో, ప్రత్యేకించి మేఘాలయలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బాగా పెంచింది, మేము మా దృష్టిపథాన్ని సాకారం చేసుకోవడానికి దగ్గరగా వెళుతున్నాము. స్వస్థ భారత్‌కు చెందిన డైనమిక్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ. ఈ కొత్త వైద్యుల దళం, ఆయుష్ ఔషధం యొక్క సూత్రీకరణలను రుజువు చేసి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చేందుకు సహాయం చేస్తుంది. వేలాది మంది స్థానిక సమాజాలలో ప్రబలంగా ఉన్న మన పాతకాలపు గృహ చికిత్సలకు వారు దగ్గరగా ఉన్నారు. సంవత్సరాలుగా, కానీ ఇప్పుడు అనేక వ్యాధులకు చికిత్స చేయడానికి శాస్త్రీయంగా నిరూపితమైన రోగి సంరక్షణ పరిష్కారాల విస్తృత శ్రేణితో, భారతదేశంలో హీల్ ఇన్ ఇండియా, ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకే హెచ్ఎన్ఐల ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్ఎన్ఐలు టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ కొనుగోలు చేయడానికి ముందు తమకు, తమపై ఆధారపడిన వారికి ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని పాలసీబజార్.కామ్ హెడ్ టర్మ్ ఇన్సూరెన్స్ రిషబ్ గార్గ్ తెలిపారు. సంపద సంరక్షణ, వారసత్వ భద్రతకు అనుగుణంగా కవరేజ్ మార్గాలను అందించే జీవిత బీమా సంస్థలు పాలసీలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ ఆకర్షణలలో చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే.. గణనీయమైన కవరేజీని అందించినప్పటికీ దాని స్థోమత ఐదు 5 కోట్ల వంటి ముఖ్యమైన కవరేజ్ కోసం నెలవారీ ప్రీమియంలు తరచూ మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల వరకు ఉంటుందన్నారు. ఇది హెచ్ఎన్ఐలకు బలమైన జీవిత కవరేజీని నిర్ధారించడానికి ఖర్చుతో కూడుకున్న మార్గమన్నారు. వాస్తవానికి ఎఫ్వై 23లో టర్మ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 25 శాతం హెచ్ఎన్ఐఎస్ ద్వారా జరిగిందన్నారు. పాలసీబజార్ అధ్యయనం ప్రకారం.. హెచ్ఎన్ఐ కొనుగోలుదారులు అత్యంత ఇష్టపడే కవర్ మొత్తం 1.75 కోట్లు అన్నారు. దాదాపు 50 శాతం కొనుగోలుదారులు ఈ కవరేజీని ఎంచుకున్నారని తెలిపారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఎన్నారైలు గణనీయమైన కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడంలో మూడు రెట్లు పెరిగాయని చెప్పారు. భౌతిక తనిఖీలు సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాల నుంచి ఈ పెరుగుదల ఏర్పడిందన్నారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లు టర్న్‌రౌండ్ సమయాన్ని తగ్గించడమే కాకుండా మొత్తం కస్టమర్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వాస్తవానికి, పాలసీబజార్ అధ్యయనం ప్రకారం 75 శాతం మంది ఎన్ఆర్ఐ కస్టమర్లు హెచ్ఎన్ఐలు అన్నారు.

# చార్టర్డ్ అక్కౌంటెంట్లను మోసగించిన నిందితుడిని అరెస్టు చేసిన నగర సి.సి.ఎస్. పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయ మాటలు చెప్పి,నమ్మించి నమ్మక ద్రోహం చేసి ఏకంగా 2.48కోట్ల మేరకు డబ్బులు వసూలు చేసి, తప్పిం చుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని నగర సి.సి.ఎస్. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి,నిందితున్ని శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబం ధించి హైదరాబాద్ సిటీ డి.డి. సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.....కాచిగూడ నింబోలిఅడ్డలోని శ్రీకృష్ణ అపార్టుమెంట్స్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ రాఠి (29) వృత్తిరీత్యా టీచింగ్ విధులు నిర్వహిస్తుంటాడు. నిందితుడు శ్రీనాథ్ రాఠి పలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయమాటలు చెప్పి,వారివద్దనుంచి అందినంత డబ్బులు దండుకున్నాడు. ఇలా ఏకంగా రూ.2.8కోట్ల మేరకు డబ్బులు వారినుంచి వసూలు చేశాడు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని ఫోన్‌చేస్తే, ఏలాంటి సమాధానం రాకపోవడంతో,గత్యంతరం లేక చార్టర్డ్ అక్కౌంటెంట్‌లు తాము నిండా మోసపోయామని నిర్ణయించుకుని సి.సి.ఎస్. పోలీసులను ఆశ్రయించి, నిందితుడు చేసిన మోసం గురించి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న సి.సి.ఎస్. పోలీసులు రంగంలోకి దిగి, తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని విశ్వాసనీయమైన సమాచారం మేరకు అతన్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ కేసు ఈ.ఓ.డబ్ల్యు.-11 టీమ్ ఏ.సి.పి. జి. వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి విచారణలో హెచ్.సి. శ్రీశైలం,పి.సి.ల నరేష్ బాబులు నిందితుడిని పట్టుకోవడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కొన్ని రోజుల క్రితం ఆమె తండ్రి సాయన్న మరణం మరువకముందే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం నిజంగా ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని అన్నారు. సాయన్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకున్నారు. ఎంతో సౌమ్యంగా అందరినీ అన్నా అంటూ పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ కళ్ళ ముందు కనిపించే లాస్య నందితా ఇక లేదు అన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నామని విషాదం వ్యక్తం చేశారు.. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# 25న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మియాపూర్ గాయత్రీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీన 13 వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను మియాపూర్ జనప్రియా అపార్టుమెంట్స్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి మూర్తి శనివారం తెలిపారు . వేదికలో పాల్గొనదలచిన వారు ముందస్తు రిజిస్టేషన్‌ను చేయించు కోవ చ్చునన్నారు. అదే రోజున స్పాట్ రిజిస్టేషన్‌కు అవకాశం ఉంటుందని మూర్తి పేర్కొన్నారు. రిజిస్టేషన్ , ఇతర వివరాల కోసం 9948321233/ 7981413159/ 9246844496/ 9346971918/ 9704405065/ 837 4065225 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ లింక్ https://forms. gle/9e4AcgSAtCdoXjnTA /94 ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలను రిజిస్టేషన్ చేసుకోవాలన్నారు.

# రాబోవు లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మల్టీజోన్-1 పరిధిలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ల బదిలీ

## తహసీల్దార్ల బదిలీకి ఉత్తర్వులు జారీ చేసిన సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ మల్టీ జోన్-1 పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్లను గత శనివారం బదిలీకి ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీ జోన్-1 పరిధిలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ల వివరాలు ఇలా ఉన్నాయి.....ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న బి. స్వాతిని,నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడీ మండలంలో పనిచేస్తున్న తహసిల్దార్ రహీముద్దీన్‌ను కామారెడ్డి జిల్లాకు,ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలో పనిచేస్తున్న మహ్మద్ జమీర్‌ను జగిత్యాల జిల్లాకు,ఆసిఫాబాద్ జిల్లాలోని రెబెన్న మండలంలో పనిచేస్తున్న సమీర్ అహ్మద్‌ను సిద్దిపేట్ జిల్లాకు,ఇదే జిల్లాలోని సిర్పూర్-యు మండలంలో పనిచేస్తున్న ఎస్. రమేష్‌ను,మంచిర్యాల జిల్లాకు,కౌతాల మండలంలో పనిచేస్తున్న కె.శ్రీపాల్‌ను హనుమకొండ జిల్లాకు,తిర్యాణి మండలంలో పనిచేస్తున్న ఆర్.ప్రహ్లాద్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు,ఆసిఫాబాద్ మండలంలో పనిచేస్తున్న కె. రమేష్‌ను మంచిర్యాల జిల్లాకు బదిలీ చేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ డి. రోహిత్‌ను కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న యు. జ్యోత్స్నను కొముర్రం భీమ్ జిల్లాకు,బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న దేశ్‌పాండే శ్రీనివాస్‌రావును, కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు,మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డి. సునీల్‌ను,కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు,భీమారం మండలంలో విధులు నిర్వహిస్తున్న బి. విశ్వంబర్‌ను,జగిత్యాల జిల్లాలో సూపరింటెండెంట్/డి.ఏ.ఓ.గా బదిలీ చేశారు. నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్‌చంద్రా మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీలతను, నిజామాబాద్ జిల్లాకు, దిల్వార్‌పూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న డి. సరితను,నిజామాబాద్ జిల్లాకు,నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.శ్రీనివాస్‌ను,జగిత్యాల జిల్లాకు,నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. గజానన్‌ను,నిజామాబాద్ జిల్లాకు,కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.సత్య నారాయణను,ఆదిలాబాద్ జిల్లాకు,నిర్మల్ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డి.కిరణ్‌మయిను,నిజామాబాద్ జిల్లాకు,జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఆరీఫుద్దీన్‌ను పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు. జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏం.ఏ.ఫారూఖ్‌ను రాజన్న సిరిసిల్లా జిల్లాకు,ఏండపల్లి మండలంలో పనిచేస్తున్న ఎం. ఉదయ్‌కుమార్‌ను,కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు,జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సి. రాజ మనోహర్‌రెడ్డిని,మంచిర్యాల జిల్లాకు,కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. విజయలక్ష్మిని,నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వి. రమేష్‌ను, పెద్దపల్లి జిల్లాలో సూపరింటెండెంట్/డి.ఏ.ఓ. అధికారిగా బదిలీ అయ్యారు. జమ్మికుంట మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎం. రజనీని,మంచిర్యాల జిల్లాలో సూపరింటెండెంట్/డి.ఏ.ఓ. అధికారిగా బదిలీ అయ్యారు. కరీంనగర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎం. కాళీచరణ్‌ను,కామారెడ్డి జిల్లాకు,పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి. రాజమణిని,జగిత్యాల జిల్లాకు,పెద్దపల్లి జిల్లా మంథని ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న టి. రవీందర్‌ను,కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు,పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఈ. పుష్పాలతను,కొముర్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రమేష్‌ను,కరీంనగర్ జిల్లాకు,సిద్దిపేట్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.రామేశ్వర్‌ను,కరీంనగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లాలోని అల్లపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎల్. వీర భద్రంను,జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు,చంద్రుగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న సదియా సుల్తానాను,మహబూబాబాద్ జిల్లాకు,చేర్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న ఆర్. అనంత రామాను,హనుమకొండ జిల్లాకు, జూలూరుపాడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఆర్. శారదను, మహబూబాబాద్ జిల్లాకు,కర్కాగూడెం మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. చంద్రశేఖర్‌ను,వరంగల్ జిల్లాకు,పాల్వంచ మండలంలో విధులు నిర్వహిస్తున్న సిహెచ్. నాగరాజును,మహబూబాబాద్ జిల్లాకు,పినపాక మండలంలో విధులు నిర్వహిస్తున్న డి. వీరభద్ర ప్రసాద్‌ను,ములుగు జిల్లాకు,టెకులపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. కృష్ణవేణిని,మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎం. శైలజాను,మహబూబాబాద్ జిల్లాకు,ఖమ్మం ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఎస్. శ్వేతను,మహబూబాబాద్ జిల్లాకు,కల్లూర్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఒ.గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాసారావును,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో విధులు నిర్వహిస్తున్న పి. సుమన్‌ను,పెద్దపల్లి జిల్లాకు,మల్హార్‌రావు మండలంలో విధులు నిర్వహిస్తున్న పిప్పరి శ్రీనివాస్‌ను,మంచిర్యాల జిల్లాకు,టెకూమట్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న పి. మంజులను,వరంగల్ జిల్లాకు బదిలీ చేశారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులాపేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. వివేక్‌ను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు,బయ్యారం మండలంలో విధులు నిర్వహిస్తున్న మేకల ఏమ్మాన్యూల్‌ను భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు,డొర్నకల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎన్. నాగ భవానిని, భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు, గార్ల మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. స్వాతి బిందును,భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు, గూడూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న మామిడి ఆశోక్‌కుమార్‌ను,భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు సూపరింటెండెంట్/డి.ఏ.ఓ.గా ,ఇనుగుర్తి మండలంలో విధులు నిర్వహిస్తున్న తోట సూర్యనారాయణను,భద్రాద్రి కొత్తగూడంకు, సీరోల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న సిహెచ్. నరేష్‌ను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు,ములుగు జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. రవీందర్‌ను,మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ మక్బూల్‌ను సి.సి.ఎల్.ఏ.కు రిపోర్టు చేయాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న టి. గౌరి శంకర్‌ను,ఖమ్మం జిల్లాకు,వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి. సదానందంను,ములుగు జిల్లాకు,కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి. జగదీశ్వర్‌ను,భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు, కామారెడ్డి జిల్లాలోని తడ్వాయి మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. సునీతను,నిజామాబాద్ జిల్లాకు, జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.సాయి భుజంగరావును,నిర్మల్ జిల్లాకు,నసరుల్లాబాద్ మండలంలో విధులు నిర్వహిస్తున్న మరుపెద్ద రాజును,జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు, లింగంపేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. సుధాకర్‌ను, నిర్మల్ జిల్లాకు,గాంధారి మండలంలో విధులు నిర్వహిస్తున్న కె. జానకిని,నిర్మల్ జిల్లాకు,డొంగ్లీ మండలంలో విధులు నిర్వహిస్తున్న రేణుకా చవాన్‌ను,సి.సి.ఎల్.ఏ.లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్డీవో కార్లాయయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఎల్. ప్రవీణ్‌కుమార్‌ను,కామారెడ్డి జిల్లాకు, నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. సతీష్‌రెడ్డిని, కామారెడ్డి జిల్లాకు, బోధన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న పి. విఠల్‌ను, నిర్మల్ జిల్లాకు, నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఏ. రషీద్‌ను, కామారెడ్డి జిల్లాకు, నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి. వేణుగోపాల్‌ను, కామారెడ్డి జిల్లాకు బదిలీ చేసినట్లు సి.సి.ఎల్.ఏ. నవీన్ మిట్టల్ తెలిపారు.

## రత్నాపూర్‌లో ఘనంగా భవాని మాత వార్షికోత్సవ జాతర













జహీరాబాద్, మేజర్‌న్యూస్ :న్యాల్‌కల్ మండల పరిధిలోని రత్నపూర్ గ్రామంలో భవాని మాత ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం రుద్రభిషేకం నిర్వహించారు. పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. ముఖ్య అథితిగా జగదిశ్వరి మాత, బస్వలింగ అవ ధూత స్వామి వారు పాల్గొన్నారు.ఈ ఉత్సవాలలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ రావికుమార్,మాజీ ఎంపిటిసి శాంతకు మార్ పాటీల్, బస్వరాజ్ గుమ్మ, శ్రీరామ్ ప్రజా సేనా అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, గున్నేల్లి అమృత్,పంచాయతి సెక్రటరి ఫయేజో ద్దీన్,బస్వరాజ్ పాటిల్, సంతోష్ పాటిల్, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు.

### పారిశుద్ధ్యం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## తుర్కయంజాలు మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి

తుర్కయంజాలు, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 23) : తుర్కయంజాలు మున్సిపాలిటిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో విధి నిర్వహణలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్లాస్టిక్, పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్, పర్యావరణం, పారిశుధ్యం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వేసవికాలమును దృుఎష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషను ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వినయ్,ఇ. ఇ హరీష్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ 2.50 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23 ) ఆమనగల్లు మున్సిపాలిటీలోని విటాయిపల్లి గ్రామనికి చెందిన కాసోజు ప్రమోద్ కూతురు తన్విశ్రీ ఓపెన్ హార్ట్ సర్జరీ చికిత్స నిమిత్తం రూ. 2,50,000 చెక్కును నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ బాధితులకు అందజేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన ఎల్ఓసి చెక్కును శుక్రవారం అందజేసినట్లు బాలాజీ సింగ్ తెలిపారు. ఎల్ వో సి చెక్కుకు సహకరించిన జిల్లెల్ల నితిన్ రెడ్డి కి ప్రమోద్ కృఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నరమోని తిరుమలేష్, కాసోజు ప్రశాంత్, బన్నే శ్రీను, కోగురు మధు, వరికుప్పలా నాగరాజు పాల్గొన్నారు.